నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం నవంబర్ 27, 2024 www.navatelangana.com

రాములను పరామర్శించిన మాజీ ఎంపీపీ



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

మండల పరిధిలోని దోనియాల గ్రామానికి చెందిన ఎలిమినేటి చిన్న రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మంగళవారం మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు ధోనియాల గ్రామంలో రాములను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్య పడవద్దు ,అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కె. అరుణ్ కుమార్ రెడ్డి, మైనంపాటి అశ్విన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుమలత భాస్కర్, ఇప్పలపల్లి జీతేందర్ యాదవ్, కొండల్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్దే ధ్యేయం

నవతెలంగాణ- కట్టంగూరు



గ్రామాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో 12 లక్షలతో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు అంతకుముందు గ్రామంలో నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి జ్ఞాన ప్రకాష్ రావు, డి ఈ నర్సింహ్మా, మహేష్, ఏపీఓ రామ్మోహన్ ,ఏఈ లు జమీల్, నవీన్ పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, నాయకులు నంద్యాల వెంకటరెడ్డి, చేగోని రవి పాల్గొన్నారు.

నల్లచట్టాలను ఉపసంహరించుకోవాలి


నల్లగొండ

- ఐక్య కార్మిక, రైతు సంఘాల నిరసన

నవతెలంగాణ- క్లాక్ టవర్

మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతాంగాన్ని ఆర్థికంగా పంట మీద హక్కు లేకుండా చేసే నల్ల చట్టాలు ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని రైతు సంఘం(సీపీఐ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ వద్ద జరిగిన నిరసనసభలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో సహజ సంపదలు ,ప్రభుత్వ రంగ పరిశ్రమలు, వ్యక్తుల ఆస్తులుగా మార్చేందుకు కార్మిక చట్ట సవరణ చేస్తూ కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న కుటిల ఆలోచనలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టికర్తలైనటువంటి కార్మికుల దగ్గర సంపద లేదు కార్పొరేట్ల చేతుల్లో మోడీ అనునాయుల చేతుల్లో ఈ దేశ సంపద నల్లధనం ములుగుతుందన్నారు. నల్లధనాన్ని వెలికి తీస్తానన్న నరేంద్ర మోడీ ఆయన మాటలు గారడి మాటలు అని విమర్శించారు. కార్మిక చట్టాలు సమూలంగా మార్చివేస్తూ సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు,వేతనాల పెంచమని హక్కు లేకుండా పని గంటలు పెంచుతూ తీవ్ర శ్రమదోగుడికి పాల్పడే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానం రద్దు కోసం,కనీస వేతన అమలు కోసం పోరాటాలు తీవ్ర తరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ మైనుద్దీన్,ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రము వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు కిసాన్ సెల్ ఎం నర్సిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ సలీం, సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి,సహాయ కార్యదర్శి ధోటి వెంకన్న, దొనకొండ వెంకటే శ్వర్లు, నూనె వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మైనుద్దీన్,జిల్లా కార్యదర్శి సుంకిశాల వెంకన్న,జమలుద్దీన్, వివిధ సంఘాల నాయకులు లెనిన్,గుండె రవి, రేవాళ్లి యాదయ్య, పీ సత్యనారాయణ, అద్దంకి నరసింహ, అవుట రవీందర్,సంబిరెడ్డి, జాన్ రెడ్డి, మదార్, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని రైతు సంఘం మహిళా కన్వీనర్ కందాల ప్రమీల పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రైతులకు కనీసం మద్దతు ధరల చట్టం చేయ లేదన్నారు. కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. భూసేకరణ చట్టం 2013ను అమలు చేయాలన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. రైతాంగాన్ని భూముల నుండి తరిమికొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించడంలో విఫలమైందని విమర్శించారు. దీంతో దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆఖరి బాధలు పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సాకుంట నరసింహ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ, ప్రతినిధులు గురుజే స్వరూప, ఆదిమల్ల సుధీర్, ఒంటెపాక జమదగ్ని, ముషం అశోక్ పాల్గొన్నారు.

హాలియా : అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేసిన నరేంద్ర మోడీ కార్మిక కర్షక రైతు కూలీలను విస్మరించి కార్పొరేట్ల కుమ్మక్కొస్తున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు , ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు షేక్ కన్వర్ ఆవేదన వ్యక్తపరిచారు.హాలియాలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా కుదించి కార్మికుల గొంతు నొక్కి వారి కష్టార్జితాన్ని కార్పొరేట్ యాజమాన్యులకు పంచుతున్నారన్నారు. ఉపాధామీ పథకాన్ని నిర్వీర్యం చేయుటకు కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించి రైతు వ్యతిరేక విధానాలు అవలంబించుట కోసం నాలుగు నల్ల చట్టాలను తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పొదిలా వెంకన్న, షేక్ సయ్యద్ హుస్సేన్ ,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ ,దంతాల యాదయ్య, శ్రీను వెంకట్ రెడ్డి ,వెంకటేశ్వర్లు ,ఐఎన్‌టీయూసీ నాయకులు వడాల లక్ష్మయ్య ,యూసుఫ్ కాశమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని అన్నారు.భీమ సౌకర్యం,ఉద్యోగ భద్రత,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేతివృత్తుదారుల సంఘం మండల అధ్యక్షులు సల్వోజు రామలింగాచారి,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మట్టం భాగ్యమ్మ,మంజుల,రామావత్ జయమ్మ,పొనుగూటి సునీత,పల్లె కౌసల్య,అందుగుల యాదమ్మ,సైదా బేగం ఊరి పక్క లింగయ్య,ఒంపు ముత్తమ్మ,రమణమ్మ మాడుగుల శ్రీను,శిరసాల రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్


హాలియా


మర్రిగూడ

భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ

- దేశ సమగ్రత కు కట్టుబడి ఉంటా : కలెక్టర్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావే మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ,దేశ సమగ్రత కు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా కమిషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి, సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్, వెంకటేష్, జ్యోత్స్న రెడ్డి,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న విద్యావేత్తలు, మేధావులు ,ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తిరుపతయ్య మృతి

నవతెలంగాణ -కట్టంగూర్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మునుకుంట్ల మాజీ ఎంపీటీసి రావుల తిరుపతయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కొరకు తిరుపతయ్య ఎంతగానో కృషి చేశారని ఆయన లేని లోటు పార్టీకి తీరనిది అన్నారు. ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేశారని కొనియాడారు. ప్రజా ఉద్యమాలలో పాల్గొనే తిరుపతయ్య విచిత్ర వేషధారాలతో కళాకారునిగా అలరించే వారని అన్నారు. వారి వెంట జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, పియన్ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు మురారి మోహన్, చిలుముల రామస్వామి, కట్టభక్కయ్య, జాల రమేష్, గుడుగుంట్ల రామకృష్ణ, ఉట్కూరు సుజాత,శాఖ కార్యదర్శి కన్నెబోయిన జనార్దన్ ఉట్కూరు శ్రీను, పన్నాల సర్వయ్య, చిన్న వెంకులు,ఉంద్రాతి లింగయ్య, కొంపెల్లి కృష్ణయ్య పాపయ్య, కోడి రుక్కమ్మ, కర్నాటి రాములు ముస్కు రవీందర్,జయప్రకాశ్ పాల్గొన్నారు.

గ్రామాలభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర



గ్రామాలభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం కు అప్రోచ్ సీసీ రోడ్డుకు మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి తో కలిసిశంకుస్థాపన చేసి మాట్లాడారు. సాగర్ నియోజకవర్గం లో మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అభివృద్ధి సంతరించుకుందని తెలిపారు. 15 లక్షలతో 300 మీటర్లు సీసీ పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో ఇంకా మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి రాజ్ కుమార్, ఎంపీడీఓ ఉమాదేవి,హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసిఅబ్బిడి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు శిశుపాల్ రెడ్డి, బానావత్ మునిలాల్,మండల యూత్ అధ్యక్షులు కిలారీ మురళీ కృష్ణ, మహిళా అధ్యక్షురాలు చామల సువర్ణ భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు వడ్డ పల్లి నర్సిరెడ్డి,బోయ నరేందర్ రెడ్డి, మండల నాయకులు నడ్డి ఆంజనేయులు, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఏంఎల్ఏ

మండల కేంద్రంలో మంగళవారం జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలో విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మెన్కర్నాటి లింగారెడ్డి తో కలిసి భారత జాతీయ రాజ్యాగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలో మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శివన్నగూడ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి, కొట్టాల గ్రామంలో 12 లక్షలతో అంగన్వాడి సెంటర్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివన్నగూడ గ్రామంలో త్వరలోనే మహిళా సమాఖ్య భవన్,సబ్ సెంటర్,రెండు అంగన్వాడి కేంద్రాలకు కొత్త భవనాలు నిర్మిస్తామని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ భవన నిర్మాణాలు ఉంటాయని తెలిపారు.చర్లగూడెం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులు అధైర్యపడవద్దని వారికి అన్ని విధాలుగా న్యాయం చేకూర్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా చర్లగూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురైన నిర్వాసితులకు బయట ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్ కు,స్థానిక పంచాయతీ కార్యదర్శికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లు పాశం సురేందర్ రెడ్డి,మేతరి యాదయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్ రావు,మాజీ సర్పంచ్ లు మాస నీలిమ చంద్రశేఖర్,కంచుకట్ల సుభాష్,సబితా యాదగిరి రెడ్డి,ఎలిమినేటి సత్తిరెడ్డి,జమ్మల వెంకటేష్ గౌడ్,గంట కృష్ణ,రంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న దత్తత పొందిన ఘట్టాన్ని గుర్తుచేసుకుంటు భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ లో భారత రాజ్యాంగ దినోత్సవంజరుపుకుని రాజ్యాంగ ప్రవేశిక (పీఠిక) చదివి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26 వ రోజున రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని ఆమోదించింది, అయితే అది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని తెలిపారు. విద్యార్థులకు రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగాలు,చర్చలు,మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించి ఈ దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ తన విద్యాభ్యాసం కోసం ఎన్నో ఆటంకాలను అధిగమించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, జె ప్రవీణ్ ,చరణ్ సిద్దర్థ ప్రవీణ్ మహేష్ అభిషేక్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మహమ్మారిని తరిమేయాలి

నవతెలంగాణ -కేతెపల్లి

సమాజంలో గంజాయి మాదకద్రవ్యాలు వంటి మహమ్మారిని తరిమేయాలని శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొర్లపాడు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లో పోలీస్ కళాబృందం నల్గొండ వారిచే గంజాయి సేవిస్తే వచ్చే అనర్థాలను, ప్రమాదాలను విద్యార్థులకు పాటల రూపంలో నృత్య ప్రదర్శన ద్వారా వివరించారు. గంజాయి నిర్మూలన, సైబర్ క్రైమ్ పై ,ఇతర నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివతేజ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మమత, కేతేపల్లి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బాలునాయక్



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

ఆరాష్ట్రంలో పేద ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దోనియాల గ్రామంలో నూతనంగా నిర్మించబోయే " గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టించేందుకు కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రజా పాలన పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను రైతు రుణమాఫీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సబ్సిడీ ప్రభుత్వ ఉద్యోగస్తులకు మొదటి తారీకున జీతాలు ఇవ్వడం జరుగుతుందని రైతులు పండించిన దానానికి కింటాకు 500 రూపాయల బోనస్ వంటివి అందించడం జరిగిందన్నారు, డిసెంబర్ చివరి నాటికల్లా మిగిలిన రైతులందరికీ కూడా 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేస్తుందన్నారు. ఎకరాకు రైతుబంధు 7500 అమలు చేసి తీరుతామని నూతన పింఛన్దారులందరికీ పింఛన్లు అమలు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు సంవత్సరాల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని రాబోయే 2028 ఎన్నికల్లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మెన్‌నాయిని జమున మాధవరెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, రైతు సహకార సంఘం చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పిడి శేఖర్ రెడ్డి, ఎస్సీ తిరుపతయ్య, ఏఈ రామచంద్రారెడ్డి, డి ఈ జీవన్ సింగ్, ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సుధాకర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, అరుణ్ కుమార్ రెడ్డి, ఇస్లావత్ శంకర్ నాయక్, జగన్ నాయక్, లాలూ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ నీలం శ్రీనివాస్ యాదవ్, మంగ్య నాయక్, కోట్ల జగదీష్, జితేందర్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో వ్యక్తిపై కత్తితో దాడి

- బాధితున్ని నల్గొండ ప్రభుత్వాస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఓ వ్యక్తిపై పోలీస్ స్టేషన్ ఆవరణలో కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన ఘటన తిరుమలగిరి సాగర్ మండలం పోలీస్ స్టేషన్లో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. కీచ్య తండాకు చెందిన సపావట్ ముని, సపావట్ మోహన్ లను ఓ కేసు విచారణ కోసం మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో పోలీసులు విచారణకు పిలిచారు. ఆ సమయంలో స్టేషన్లో ఎస్సై వీరశేఖర్ మండలంలోని ఎమ్మెల్యే పర్యటనకు బందోబస్తుకు వెళ్లగా, పోలీస్ సిబ్బంది వారిని ఎస్సై వచ్చేవరకు వేచి ఉండవలసిందిగా చెప్పారు. దీంతో ముందుగానే ప్లాన్ ప్రకారం తన వెంట తెచ్చుకున్న కత్తితో సపావత్ మోహన్, మునిని, చేతిపై, పొట్టలో, వీపుపై విచక్షణారహితంగా దాడి చేశాడు. బాధితుడు కేకలు వేయడంతో చేరుకున్న సిబ్బంది వెంటనే వచ్చి నిందితుడిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డ మునిని చికిత్స నిమిత్తం నల్గొండలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై వీరశేఖర్ తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన రక్షకభట నిలయంలో ఈ సంఘటన జరగడంతో స్టేషన్‌కు వచ్చిన బాధితులు, అక్కడే మార్కెట్ యార్డులో ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులు భయభ్రాంతులకు గురయ్యారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

నవతెలంగాణ -శాలిగౌరారం

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని ఎంపీవో పద్మ అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 17వ వారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకొని నెల నెల పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో పౌష్టికాహార దాతలు లయన్స్ క్లబ్ మెంబరు గుండ్ల రామ్మూర్తి -నాగసులోచన దంపతులు, మండల వైద్యాధికారి వెంకటేష్,పిహెచ్ ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయామణి,మరియా,లయన్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ,లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,మెంబర్ దునక వెంకన్న,స్టాఫ్ నర్స్ రమా,హెల్త్ అసిస్టెంట్లు,ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



రాష్ట్రంలో విలన్ పాలన సాగుతోంది

- 29న దీక్షా దివాస్ • మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -క్లాక్ టవర్

రాష్ట్రంలో విలన్ పాలన సాగుతోందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ చేసిన పాలన దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. ఎన్నో పథకాలను తెచ్చి ప్రజలను దేవుళ్లను లాగా చూసుకున్నాడన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివాస్ కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29 దీక్షా దివాస్‌ను ఘనంగా జరుపుకోవాలన్నారు. కేసీఆర్ ఇవ్వాళ రాష్ట్రంలో విలన్ పాలన నడుస్తుందని, వచ్చే రోజుల్లో రాబోయేది కేసీఆర్ ,మళ్ళీ కేసీఆర్ సీఎం అవ్వడం ఖాయమని ఈ విషయం కాంగ్రెస్ వాళ్లకు కూడా తెలుసు అని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ ను తెచ్చిన మహానుభావుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజలు భయపడుతున్నారన్నారు. కేసీఆర్ అంటేనే తెలంగాణ పేగు బంధమని, అభివృద్ధి ఎజెండాగా ముందుకు పోయినం కడుపు కట్టుకొని అభివృద్ధి చేసినం కానీ మన నాయకుని పాలనను కాపాడుకోలేక పోయినమని అన్నారు. ఇప్పుడు మళ్లీ మన గురించి చెప్పుకోవాలి కేసీఆర్ పొరాట పటిమను, గొప్పతనాన్ని ఈతరం యువతకు తెలియజేయాన్నారు. ఉద్యమ నేపథ్యం, తెలంగాణ సాధన ను విడమరిచి చెప్పాలన్నారు. దీక్ష దివాస్ రోజు కేసీఆర్ దీక్షకు సంభందించిన ఫొటో ప్రదర్శన చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మండలి సభ్యులు కోటి రెడ్డి జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్, ప్రకభాకర్ రెడ్డి, మల్లికార్జును, తదితరులు పాల్గొన్నారు .

గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండలంలోని రాజవరం గ్రామంలో ఎస్ఆర్ఈజిఎస్ నిధులు రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి , ఎం ఎస్ ఓ శారద ,ఎంపిడిఓ మల్లీశ్వర్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ , మాజీ ఎంపిపి ఆగోత్ భగవాన్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి , దేవస్థానం కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి , కాంగ్రెస్ నాయకులు శాగం రాఘవ రెడ్డి , షేక్ రహీం , కెశావత్ నగేష్ ,బద్దేల వెంకన్న , నెమలి శ్రీధర్ రెడ్డి ఎంపిఓ బిక్షంరాజు , పిఆర్ ఏఈ సైదులు ,ఏపియం నర్సింహా , ఆర్ఐ లక్ష్మీ కాంత్ ,కార్యదర్శి సత్యనారాయణ చారి , గ్రామలుస్తు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: ఆర్డీఓ



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఆర్డీవో వేణుమాధవరావు అధికారులకు సూచించారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వేణుమాధవరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని, కాంటాలలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. సమావేశ అనంతరం మండలంలోని రామన్నగూడెం, కందగట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కందగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, వ్యవసాయ అధికారి దివ్య, ఎంఈఓ దారాసింగ్ ,ఆర్ఐ లు స్వప్న ,ప్రదీప్, ఏపీఎం మంజుల, సహకార బ్యాంకు సీఈవో లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

'కాంట్రాక్టు ఉద్యోగును పర్మినెంట్ చేయాలి'



నవతెలంగాణ-హుజూర్ నగర్ టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కరోనా సమయములో ప్రాణాలను సైతం లెక్కచేయక సేవలు అందించిన శానిటరీ, సెక్యూరిటీ గార్డ్, తదితర ఔట్సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేస్తామని హామీ గత ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీని అమలు చేయడంతో పాటు ఇల్లు లేని కార్మికులకు ఇండ్లు ,ఇంటి స్థలంతో పాటు రూ.10 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని, అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బత్తిని నాగయ్య, సిగినం నరసయ్య, ఇందిరాల శ్రీను, మేకల శ్రీను, భూపమ్మ, బత్తిని గోదావరి, యశోద, ఉష, పగిళ్ల పద్మ, సిగినం తులసి, ఉపేంద్ర, సైదమ్మ, సైదమ్మ, పద్మ భద్రమ్మ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు పిలుపు



సూర్యాపేటలో..



తుంగతుర్తిలో..

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 29, 30 డిసెంబర్ 1 తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఎంవిఎన్ భవనంలో ఉయ్యాల నగేష్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ టూటౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లా ఏర్పడ్డ తర్వాత మొదటిసారిగా జిల్లా కేంద్రంలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభల సందర్భంగా నవంబర్ 29న గాంధీ పార్కులో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీలు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఈ బహిరంగసభకు ప్రజలు అధిక సంఖ్యల హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి పిండిగ నాగమణి, టూటౌన్ కమిటీ సభ్యులు భోల్ల వెంకటరెడ్డి, మండల్ రెడ్డి వెంకటరెడ్డి, కోటా సృజన, కామ్రేడ్ శ్రీనివాస్, చిత్రం భద్రమ్మ కంచుగట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: సూర్యపేట జిల్లా కేంద్రంలో జరగనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటా సీపీఐ(ఎం) ప్రచారం చేస్తూ ఈ నెల 29న జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ఓరుగంటి అంతయ్య, మండల కమిటీ సభ్యులు ముత్తయ్య, యాదగిరి, సోమయ్య ప్రభాకరు పాల్గొన్నారు.



మద్దిరాలలో..

మద్దిరాల: సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా మూడో మహాసభల సందర్భంగా నవంబర్ 29న గాంధీ పార్కులో జరిగే బహిరంగ సభకు ప్రజలు భారీగా సూర్యాపేటకు తరలిరావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గోరంట్ల చౌళ్ళ తండా గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు సిపిఎం మండల నాయకులు కన్నె వీరయ్య, టీక్యమంగ్యా, ధనకోటి, పంతులు, నాగులు పాల్గొన్నారు.



కోదాడరూరల్..

కోదాడరూరల్: 29న జరుగు సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోనీ కూరగాయల మార్కెట్‌లో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జుట్టు కొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, ఏసోబు, శరభంద రెడ్డి, శ్రీను, సత్తిరెడ్డి, వెంకన్న, ఉపేందర్, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

మోతె: జిల్లా కేంద్రంలో గాంధీ పార్కులో జరిగే సీపీఐ(ఎం) మహాసభకు వేలాదిగా ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సిరికొండ రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామాల్లో మహాసభలను విజయవంతం చేయాలని ఇంటింటా సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య కాంపాటి శ్రీను చర్లపల్లి మల్లయ్య బానోతు లచ్చిరాం వ్యవసాయ కార్మిక



మోతె..

సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం రాములమ్మ మల్లమ్మ వెంకన్న పాల్గొన్నారు.

గరిడేపల్లి: ఈ నెల 29, 30న సూర్యాపేట గాంధీ పార్క్‌లో జరిగే సీపీఐ(ఎం) 3వ మహాసభలకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో గ్రామ పార్టీ కార్యదర్శి తుమ్మల సైదయ్య శాఖ కార్యదర్శి సుందరి వీరరాఘవయ్య కోరారు. ఈ ప్రచారంలో శ్రీనివాస్, జంగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

చింతలపాలెం: ఈనెల 29న సూర్యాపేటలో జరుగు సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మేళ్లచెరువు మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి వట్టేపు సైదులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సైదులు, రాములు, అంజి వెంకటేశ్వర్లు, రాజా పాల్గొన్నారు.

మునగాల: సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కమిటీ సభ్యులు నందిగామ సైదులు పిలుపునిచ్చారు. కొక్కిరేణిలో పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు రావుల పెంట బ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప సర్పంచ్ రావుల పెంట బ్రహ్మం, ములకలపల్లి నాగరాజు, మంద శ్రీరాములు,షేక్ అత్తర్ పాషా, శ్రీకాంత్, సైదులు, చంద్రయ్య, భద్రయ్య, జయరాజు, అంజి, రాములు, వెంకన్న, బుజ్జయ్య పాల్గొన్నారు.

నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరీ బాధ్యత

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్



నవతెలంగాణ-నూతనకల్

భవిష్యత్తు తరాల కోసం నీటిని సౌరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని శంభుని చెరువు ఆవరణంలో నిర్వహించిన సరోవర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తు తరాల కోసం నేటిని సంరక్షించాలి అనే ఉద్దేశంతో ప్రధాని మోడీ అమలు చేస్తున్న అమృత సరోవర్ పథకంపై అవగాహన కల్పించారు. నీటిని



పొదుపు చేసుకుంటే వ్యవసాయ సాగుకు ఉపయోగపడుతుందని చెరువులను కుంటలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘం సభ్యులు, ప్రజలతో రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధి హామీ లో 100 రోజులు పని చేసిన వారిని, జీపీ మల్టిపార్పస్ వర్కర్స్ సన్మానం చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్ర పనితీరు ఏర్పాట్లు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీ ఆలస్యం జరగకుండా వేగంగా చేయాలని ఆదేశించారు. రైతులకు డబ్బులు వేగంగా చెల్లించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లు యజమానులు, సిబ్బంది మరింత జాగ్రత్తగా వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని సూచించారు. కొనుగోలు జరిగిన వెంటనే మిల్లులకు రవాణా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పి ఎస్ సి ఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తాసిల్దార్ పి శ్రీనివాస్ ఎంపీడీవో సునీత ఏవో మురళీధర్ ఏపీఎం రమణఖర్ పాల్గొన్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధాలను ఉపసంహరించుకోవాలి



నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని రైతు సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్‌కెఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ నుండి శంకర్ విలాస్, పాత బస్ స్టాండ్, పొట్టి శ్రీరాములు సెంటర్, వాణిజ్య భవన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగ్గా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శీను, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి ఎస్‌కే నజీర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంగం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రెబల్ శ్రీను, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిధూళిపాటి ధనుంజయ్, కోట మధుసూదన్ రెడ్డి, పోరడ్ల దశరధ, కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, బుర్ర వెంకటేశ్వర్లు, దంతల రాంబాబు, గుగులోత్ రాజారాం, కమ్మపాటి రాము యాకలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, మేడమెట్లు వెంకటేశ్వరు రావు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి చింతకాయల రాము డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్‌ను పెంచి, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు కేటాయించాలన్నారు. అడ్డగోలుగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను, విద్యుత్ సవరణ బిల్లు- 2022ను రద్దు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులకు కనీస వేతనంగా రూ 26 వేలు, రూ.10 వేల పెన్షన్‌ను అందించాలన్నారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు యరగాని గురవయ్య గౌడ్, మేకల నాగేశ్వర రావు, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చొప్పిడి సావిత్రి, మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్, మద్దం నాగేందర్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూపతి శ్రీను, హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేందర్, ఐతగాని వీరస్వామి పాల్గొన్నారు.



ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో ఘనంగా నిర్వహించారు. అధికారులు జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర భారతం కోసం పోరాటం చేసిన తర్వాత లిఖిత పూర్వకంగా రాజ్యాంగం ఉండాలని సభలో తీర్మానం చేసి చైర్మెన్‌గా బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రాజ్యాంగాలను చదివిన తరువాత మన దేశాన్ని నడిపించటానికి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నుండి సకిలం రాజేశ్వరరావు, బిఆర్ఎస్ నుండి సత్యనారాయణ పాల్గొన్నారు.



తిరుమలగిరి: బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ఒక దళితుల కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రచించారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, పార్టీ మండల అధ్యక్షులు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, కందుకూరి అంబేద్కర్, మూల అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మీడియా ఇన్చార్జి లక్ష్మయ్య పాల్గొన్నారు.

కోదాడరూరల్: మన రాజ్యాంగమే మనకు రక్ష అని రాజ్యాంగ విలువలను కాపాడాలని మండల విద్యశాఖాధికారి సలీంషరీఫ్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుల చేత మానవహారంగా నవంబర్ 26 పాఠశాలలో ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ విశిష్టత మౌలిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు , ఒకటో వార్డు కౌన్సిలర్ కొనతం చిన్న వెంకటరెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ రణపంగా నాగయ్య, మునిసిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మరియు, కార్యాలయ అధికారులు వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు పలు విద్యాసంస్థలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠికను చదివించారు. ఈ మేరకు మండల పరిధిలోని సూర్య నాయక్ తండలో గ్రామపంచాయతీ కార్మికులను పంచాయతీ కార్యదర్శి చైతన్య సన్మానించారు.

పెన్‌పహాడ్: మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద సిబ్బందిని శాలువాలతో సన్మానించి, వారు అనునిత్యం గ్రామంలో చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పశువుల కొట్టం నిర్మాణం కొరకు మార్కింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ లాలునాయక్, ఎంపీడీవో వెంకటేశ్వరావు, ఎంపీఓ సంజీవయ్య, ఏపిఓ రవి ఏపిఎం అజయ్ నాయక్, ఏకస్వామి పంచాయతీ కార్యదర్శి అఖిల్, ఎఫ్ఏ జ్యోతి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం



నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన గాజుల లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు తుంగతుర్తి మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి క్వింటా బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బయ్య వీరయ్య, మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వర రావు బిఆర్ఎస్ నాయకులు, బయ్య లింగయ్య, గాజుల ఉపేందర్ బొడ్డు వెంకన్న, గాజుల అమృతయ్య, గాజుల మల్లయ్య, గాజల రమేష్, గాజుల సుందరయ్య, గాజుల విజయ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ పి.రాంబాబు



నవతెలంగాణ-కోదాడ రూరల్

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని ద్వారకుంట, నల్లబండగూడెం గ్రామాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం తూకం వెంట వెంటనే వేయాలన్నారు. ధాన్యం లారీల్లో రైస్‌మిల్లుకు తరలించి ట్యాబ్‌లో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలన్నారు. తద్వారా రైతులకు డబ్బులు తొందరగా రావటానికి అవకాశం ఉంటుందన్నారు. ధాన్యంలో తప్పతాలు లేకుండ చూడా లన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్‌డిఓ సూర్యనారాయణ, ఎంఆర్ఓ వాజిద్ అలీ, ఎంపీడీఓ రామ చందర్ రావు, ఎంపిఓ పాండు రంగన్న, పాక్స్ సిఈఓ ఉన్నారు.

వసతి గృహంలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని స్థానిక తహసీల్దార్ సురగి సైదులు మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించినట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఉపయోగించే గదులు, టాయిలెట్స్, బాత్రూంలు పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వండేటప్పుడు పాత్రలను శుభ్రంగా కడగాలని మరియు తాజా కూరగాయల్ని వాడాలని వార్డెన్ కు మరియు వంట మనుషులకు సూచించారు.ప్రతి రెండు వారాలకు ఒకసారి ఇదేవిధంగా ఆకస్మికంగా సందర్శించి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని తెలిపారు. హాస్టల్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పెన్షనర్లకు నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

పెన్షనర్లకు నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 70 నుండి 80 సంవత్సరముల వయస్సు కలిగిన పెన్షనర్లు అనేక దీర్ఘకాలిక వ్యాధులకు లోనై వైద్యం చేయించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు .మోకాళ్ల నొప్పులు,గుండె సంబంధిత,కిడ్నీ, షుగర్ వ్యాధులకు ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేసి వైద్యం చేయించుకోలేక పోతున్నామని తెలిపారు.అప్పు చేసి వైద్యం చేయించుకున్న ఒక లక్ష రూపాయల కన్నా ఎక్కువ ఇవ్వడం లేదని పేర్కొన్నారు.అది కూడా సంవత్సరం పడుతుందన్నారు.పెన్షన్ నుండి ఒక శాతం కాంట్రీబ్యూషన్ చెల్లిస్తామని, ఒక శాతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే ఏదైనా ఒక ఇన్సూరెన్స్ కంపెనీతో అనుసంధానం చెసుకోవాలని కోరారు. దాని ద్వారా నగదు రహిత వైద్య సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పినట్టు పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల డిసెంబర్ నెలలో ధర్నా కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంమం జిల్లా అధ్యక్షులు ఎస్ సుదర్శన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి టి రాంబాబు పాల్గొన్నారు.

ఆగిఉన్న లారీని ఢీ కొట్టిన మరో లారీ



- రోడ్డు ప్రమాదంలో లారీ దగ్ధం
- రహదారి వెంబడి ఆగి ఉన్న వాహనాలతో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

లారీని వెనకనుండి మరో లారీ ఢీ కొట్టి ఓ లారీ పూర్తిగా దగ్ధమైన ఘటన మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో జాతీయ రహదారిపై హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న లారీ ముందు ఆగి ఉన్న బియ్యంలోడు లారీని వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో బియ్యంలోడు లారీ బోల్తా పడింది. లారీలో ఉన్న బియ్యం బస్తాలు మొత్తం క్రిందపడిపోయాయి. ప్రమాదానికి కారణమైన లారీలో షార్ట్ సర్క్యూట్ జరిగి లారీ క్యాబిన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ప్రాణం నష్టం జరగలేదు. రాత్రిపూట కావడంతో లారీలో మంటలు చెలరేగడంతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. బియ్యం లోడ్‌ను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. రేషన్ బియ్యానికి సంబంధించినది కాదు అని తేల్చి చెప్పారు.

రహదారి వెంబడి ఆగి ఉన్న వాహనాలతో పెరుగుతున్న ప్రమాదాలు..

రహదారుల వెంబడి ఆగి ఉన్న వాహనాల కారణంగా పట్టణ పరిధిలో అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకమున్నాయి. పోలీసు అధికారులు రహదారుల వెంబడి వాహనాలు నిలబడకుండా చూడాలి అని వాహనదారులు కోరుతున్నారు. వాహనాలు ఆగగానే పెట్రోలింగ్ పోలీసు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి వాటిని ఎక్కడ ఆగకుండా చూడాలి అని లేనిపక్షంలో వాటిపై చర్యలు అయిన తీసుకోవాలని కోరుతున్నారు. వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు మార్జిన్ సదుపాయం లేక ముఖ్యంగా ఆగి ఉన్న వాహనాలను ఢీ కట్టాల్సిన పరిస్థితి దాపురించింది అని వాహనదారులు తెలుపుతున్నారు. పట్టణ పరిధిలో ముఖ్యంగా జాతీయ రహదారిపై, అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో, మేళ్లచెరువు వెళ్లే రహదారిపై అధికంగా భారీ వాహనాలను ఆపి డ్రైవర్లు తమ పనులను చేసుకుని వెళ్లి వచ్చేసరికి ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీసు అధికారులు పర్యవేక్షించి ప్రమాదాలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణంతో.. తీరిన కష్టాలు

- సీపీఐ(ఎం) ఆందోళనలతో నిధులు మంజూరు చేసిన ఉత్తమ్



నవతెలంగాణ-మునగాల

గణపవరం వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కావటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. దశాబ్దాలుగా ఈ వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు పడరాని పాట్లు పడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు గడిచిన అనంతరం బ్రిడ్జికి మోక్షం లభించిందని పలువురు తెలిపారు. వాగుపై బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు నిర్వహించారు. అదే సమయంలో సీపీఐ(ఎం) నాయకులు జూలకంటి రంగారెడ్డి, మేదరమెట్ల వెంకటే శ్వరరావు, చందా చంద్రయ్యలతో కలిసి కొక్కిరేణి నుంచి మునగాల వరకు పాదయాత్ర చేశారు. ఇంకా గణపవరం కొక్కిరేణి గ్రామ సీపీఐ(ఎం) సర్పంచ్‌లు చందా నాగేశ్వర మ్మ రావులపెంట వెంకన్న ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి పాదయాత్ర నిర్వహించారు. రోడ్డు విస్తరణతో పాటు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని తాహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. గణపవరం తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి, వెలిదండ, చెట్ల ముకుందా పురం, తంగెళ్ళగూడెం ప్రజలు మునగాల మండల కేంద్రానికి రాలేని రోజులు అనేకం వున్నాయి. దీనిపై పార్టీ నాయకులు కలెక్టర్ మరియు ప్రభుత్వం దృష్టికితీసుకుపోయారు. ఎట్టకేలకు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అప్రోచ్ రోడ్డు పనులకు ప్రభుత్వం రూ.8 కోట్ల నిధులను మంజూరు చేసింది. 12 పిల్లర్లను ఏర్పాటు చేసి 125 మీటర్ల పొడవు బ్రిడ్జి పనులను గుత్తే దారు 7నెలల్లో కాలంలో పూర్తి చేశారు.

ఉత్తమ్ సహకారం మరువలేనిది: రైతు సంఘం నాయకులు చందా చంద్రయ్య



గణపవరం వాగుపై బ్రిడ్జి నిర్మాణాకి జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయిం చారు. వారి సహకారం మరువలేనిది. ఆయన ఎంపిగా వున్న సమయంలోనే నిధులు మంజూరుకు కృషి చేశారు. మంత్రి చొరవతో ఈ ప్రాంతం ప్రజలు కష్టాలు తీరుతాయని రైతు సంఘం నాయకులు చందా చంద్రయ్య అన్నారు.

భారత రాజ్యాంగదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ హనుమంతరావు సమక్షంలో జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ ప్రజలమైన మేము దేశసార్వభౌమ్య, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ, న్యాయం,భావం, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన వీటి స్వాతంత్ర్యం, అంత'స్తులోనూ, అవకాశంలోనూ సమా నత్వాన్ని చేకూర్చుటకు,



అందరిలోనూ వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను కాపా డేందుకు అంకితభావంతో కృషి చేస్తామని' ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టరేట్ వీరారెడ్డి,ఏఓ జగన్మోహన్'ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న వికలాంగ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర డిఫరెంట్లీ ఎబుల్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం డిసెంబర్ ఒకటవ తారీఖున హైదరాబాద్ గాంధీ భవన్ సమీపంలో ప్రకాశంహాలులో నిర్వహించనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొలుపుల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా పలువురు మంత్రులను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య ఘనసన్మానం చేయనున్నట్టు తెలిపారు.వికలాంగ ఉద్యోగుల సమస్యలపై చర్చ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయబడవు

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు.ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు.ఎన్నికలలో ఓడిపోయి నప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపిందని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన మచ్చ పాపయ్య ఇటీవల అనారోగ్యానికి గురై సోమవారం మృతిచెందడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి రూ.10 వేలు, కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి రూ.5 వేలు, మండలంలోని పహిల్వాన్‌పురంకు చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి రూ.5 వేలను మంగళవారం ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి, శంకరయ్య, నర్సింహ, విష్ణుచారి, సత్తయ్య,వబ్బుఎల్లయ్య, మొగిలిపాక రాంబాబు, మహేష్, అంజిరెడ్డి, నర్సింహా పాల్గొన్నారు.

పూర్ణగిరి ఆలయధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగుకు పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని నమాత్‌పల్లి గ్రామానికి చెందిన స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ ధ్వజస్తంభానికి ఇత్తడి తొడగును జనగాం జిల్లా పెంబర్తిలో రావి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలి ంచినట్లు మాజీ సింగిల్ విండో వైస్‌చైర్మెన్ ఎల్లాంల జంగయ్య యాదవ్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల బత్తిని సుధాకర్‌గౌడ్, పబ్బతి ఉప్పలయ్య, సుర్వంగ నర్సింహ, మట్ట బాలకృష్ణ గౌడ్, ఎల్లాంల పెద్ద జంగయ్య, వంగాల రమేష్‌గౌడ్,ఎల్లాంల స్వామి, కంబాలపల్లి రఘు, బండి మహేష్, సుర్వంగ శ్రవణ్‌కుమార్, ఎల్లాంల వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

అందరికీ రాజ్యాంగఫలాలు అందాలి

నవతెలంగాణ-రామన్నపేట

సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అందరికీ రాజ్యాంగ ఫలాలు అందాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష అన్నారు. రాజ్యాంగ



దినోత్సవం సందర్భంగా మంగళవారం కోర్టు ఆవరణలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలోచన వ్యక్తిత్వం, నమ్మకం, విశ్వాసం, హోదా, సోదర భావం, వ్యక్తిగౌరవం, మన దేశం యొక్క ఐక్యతకు, సమగ్రతకు భరోసా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ ఉయ్యాల హనుమంతుగౌడ్, బార్ అసోసియేషన్ కోశాధికారి మామిడి వెంకటరెడ్డి, బాసరాజు అశోక్ కుమార్, యాదాసు యాదయ్య, స్వామి, కోర్టు సూపరింటెండెంట్ బాలగోనిశివరాజు, మధులిక, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అచివ్‌మెంట్‌పై సర్వే ఒక్కరోజు శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి

నేషనల్ అచీవ్మెంట్ సర్వే నిర్వహణకు ఎంపిక చేయబడిన ఫీల్డ్ ఇన్విజిలేటర్స్‌కు శిక్షణను జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు.వెన్నెలకళాశాలలో ఎన్ఏఎస్ 2024 ఎన్సీఈఆర్టీ, సీబీఎస్ఇ భారత ప్రభుత్వ విద్యా మంత్రత్వ శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రెటరీ ఆడిపాండు, కోఆర్డినేటర్ టి.శ్రీనివాస్, మాస్టర్లు షేక్‌జానీ,కె.నర్సింహాచారి పాల్గొన్నారు.

కార్మికులను సన్మానించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



మండలకేంద్రంతో పాటు కూరెళ్ళ, తుక్కాపురం గ్రామాల్లో ఉపాధిహామీ పనుల జాతర నిర్వహించి ఉపాధి హామీలు ఎక్కువ రోజులు పనిచేసిన కార్మికు లను, పారిశుధ్య కార్మికులకు మంగళ వారం ఎంపీడీవో రాములు నాయక్ శాలువా కప్పి సన్మానిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈపీఓ రమేశ్,పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్, అధికారులు యాదిరెడ్డి, శ్రీశైలం, సుదర్శన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

71వ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో డిసెంబరు ఒకటిన ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి 71వ మహిళా కబడ్డీ జట్టు ఉదయం 10 గంటలకు ఎంపిక చేయనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో పాల్గొనే ,క్రీడాకారులు 75 కిలోల బరువు లోపు వారై ఉండాలని, ఎంపిక కొరకు ఆధార్‌కార్డుతో రావాలని సూచించారు. జిల్లా జట్టుకు ఎన్నికైన క్రీడాకారులు, డిసెంబర్ 7 నుండి 10 వరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరుగు రాష్ట్ర క్రీడా పోటీలలో పాల్గొంటారని వివరించారు. వివరాలకు:సెల్ ,9848387964 ,7702626927, నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



ఎరువుల దుకాణాల్లో స్టాక్‌బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎరువుల దుకాణాలలో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు డి.పద్మావతి అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మంగళవారం ఎరువుల, విత్తనాల దుకాణాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాస్‌తో కలిసి తనిఖీ చేశారు.విత్తనాల, ఎరువుల స్టాక్ రిజిష్టర్లును, విత్తన ప్యాకెట్ల వివరాలను పరిశీలించారు. విత్తనాల ఎరువుల దుకాణాలలో ప్రతిరోజు తప్పకుండా స్టాక్ బోర్డులను రాయాలని సూచించారు. రైతులు విత్తనాలను వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, విత్తనాలను తప్పకుండా ఎంఆర్పీ ధర మేరకు మాత్రమే అమ్మాలన్నారు.అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. అనంతరం గ్రామంలోని రైతు వేదికను సందర్శించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు.రైతువేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు షాలిని,నాగార్జున,శివకుమార్ షాకీరా,స్నేహ,ఎరువుల దుకాణాల నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

డిసెంబర్ 15,16,17వ తేదీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల, మున్సిపల్ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు బండారు నర్సింహఅధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రధానంగా చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లా మహాసభలలో మూడు సంవత్సరాల నుండి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల గురించి చర్చించుకుంటామన్నారు. రాబోయే కాలంలో జిల్లా సమగ్రాభివృద్ధి, చిన్ననీటి వనరులకు కీలకమైన కాల్వల పూర్తి కోసం, బస్వాపురం ప్రాజెక్టు, శివన్నగూడెం, గంధమల్ల రిజర్వాయర్ పూర్తి కోసం ఉద్యమాలు రూపొందించబోతున్నామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యపరంగా ఎదుర్కొంటున్న అత్యంత కీలకమైన ఎయిమ్స్ పూర్తిచేసి అన్ని రకాల వైద్యం అందించడంతోపాటు జిల్లా కేంద్ర హాస్పిటల్, ఏరియా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించి, డాక్టర్లను నియమించి వైద్యం అందించాలన్నారు. విద్య పరంగా భువనగిరి, చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్, పీజీ కళాశాలలను ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేశారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాద భావజాలంపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ మహాసభల్లో చర్చించనున్నట్టు తెలిపారు. మహాసభల జయప్రదం కోసం ఈ ప్రాంత ప్రజలంతా అన్ని రకాలుగా సహకరించి, ఆతిథ్యమిచ్చి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి



సైదులు, గోశిక కరుణాకర్, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, రాగీరు కృష్ణయ్య, గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్‌కుమార్, ఉష్కాగుల శ్రీను, రమేశ్, పల్లె మధుకృష్ణ, ఎమ్‌డి.ఖయ్యూమ్, రేష్మ, రొడ్డ సోని, బత్తుల దాసు, పల్లె శివ, బోదాసు వెంకటేశ్, ఆనగంటి రాజు, బొడ్డు రాజు, బత్తుల లక్ష్మయ్య, తీగుళ్ల శ్రీను, తొర్పునూరి మల్లేశ్, చెరుకు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- డిసెంబర్‌లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో రూ.10లక్షల నిధుల అంచనా వ్యయంతో అంగన్వాడీ భవన నిర్మాణానికి బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.అంతకుముందు ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన రోప్స్ సందర్శించారు.ఆ తర్వాత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఓటు వేసే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతోపాటు ఓటు వేశారు.తర్వాత గ్రామంలో బీర్ల ఐలయ్య చదువుకున్న తరగతి గది బెంచీలో



కూర్చున్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట ఇస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ, అభివృద్ధి సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయవత్సవాలలో భాగంగా, రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో



రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది అని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలును ప్రజలను వివరించాలన్నారు. అక్కాచెల్లెళ్లకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రతి ఇంట్లో గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు.పదేండ్లలో గ్యాస్ ధర 1200 రూపాయలు అయిందని, ప్రజా పాలన ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేసిందని చెప్పారు.మిగిలిపోయిన వాళ్లకు కూడా డిసెంబర్‌లో తప్పకుండా రుణమాఫీ అవుతుందన్నారు. మహిళా సంఘాలను ప్రోత్సహించి మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు, సన్నోడ్లకు 500 బోనస్ ఇవ్వాలని మన ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతోటి నియోజకవర్గంలో వర్షాలు లేకున్నా దాదాపు అన్ని చెరువులు నింపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్‌గౌడ్, యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్,పీఏసీఎస్ డైరెక్టర్ ఏమాల ఏలేందర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసిరుద్దీన్, పీఏసీఎస్ డైరెక్టర్ కోల లింగం, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు కనకమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, సుంచు సంజీవ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

పాఠశాలలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం భువనగిరి పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మధ్యాహ్నం భోజన పథకంలో వండిన వంటను పరిశీలించారు. మంచిగా వున్నాయని,రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు.విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు.భోజనం ఎలా ఉందని



విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసు కోవాలన్నారు.పరిసరాలు పరిశు భ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.నాణ్యతా ప్రమా ణాలను తప్పకుండా పాటిస్తూ పప్పు,కూరగాయలు, ఆకుకూరలను వండాలన్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.ఉపాధ్యాయులు విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విద్యను బోధించాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పదవ తరగతిలో వెనకబడుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు.మన ఊరు- మనబడిలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనుల వెంటనే మొదలు పెట్టాలని పంచాయతీరాజ్ .ఇ ఇ కి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేణుక, ఇన్‌చారిజ హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు మూర్తి,విజ్ఞశ్రీవాణి, రామలింగయ్య ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీమనపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొమ్ము నరసింహ, చిలువేరు లక్ష్మయ్య, బైకాని అబ్బయ్య, కలుకూరి చంద్రమ్మ పొట్ట మౌనిక అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున ఐదు కుటుం బాలకు రూ.25వేలను మంగళవారం సంక్షేమ సంఘం అధ్యక్షులు అనిరెడ్డి జగన్‌రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కొత్త పర్వతరెడ్డి, ఉపాధ్యక్షులు వడ్డమని వెంకటేష్, ఇరటి మల్లేశం, ప్రధాన కార్యదర్శి కర్నాటి పాండు, కోశాధికారి కందడి జైపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బద్దం లక్ష్మారెడ్డి, యాట కైలాసం, చిలువేరు శేఖర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు కందాల సత్తిరెడ్డి, సభ్యులు చిలివేరు నర్సింహ పాల్గొన్నారు.

అప్పులుచేసి వంటచేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసే మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లు రాక అప్పు చేసి వంట చేస్తున్నారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అన్నారు.మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు వంట



చేయాలంటే నిత్యం కూర గాయలు వంట సామగ్రిలను అప్పు తెచ్చి లేక కిరాణాలలో ఉద్దెరకు తీసుకువచ్చి విద్యార్థులకు వంట చేస్తున్నారు ప్రభుత్వ మాత్రం ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అంటూ మధ్యాహ్న భోజన పథకానికి సరైన నిధులు ఇవ్వకుండా గొప్పలకు మాత్రమే పరిమితమైందన్నారు. కార్మికులే విద్యార్థులకు అప్పు తెచ్చి ఉద్దర తెచ్చి వంట చేస్తున్నారన్నారు.వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, మధ్యాహ్న భోజన కార్మికులు అంజమ్మ, సాలమ్మ లక్ష్మికవిత,లలిత, జయమ్మ వెంకటమ్మ, యాదమ్మ, యాదమ్మ రమాదేవి, వసంత పాల్గొన్నారు.

అంగన్వాడీ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో నూతన అంగన్వాడీ భవన నిర్మాణపనులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు.అంతకుముందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్మికులకు జాతీయ ఉపాధి హామీ చట్టంలో వందరోజులు పూర్తి చేసుకున్న వృద్ధులను సన్మానించారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘనస్వాగతం పలికి సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్, బల్ల యాదేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగఫలాలు అందరికీ అందాలి

నవతెలంగాణ-భువనగిరి

భారత రాజ్యాంగ ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.రాష్ట్రంలోని ప్రతి పల్లెలో ఎస్సీ, ఎస్టీల శ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

25 నుంచి డిసెంబర్ 10వరకు..

స్త్రీలపై హింసా నివారణా పక్షోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

స్త్రీలపై హింసా నివారణ పక్షోత్సవాలు నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని సార్డ్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల తెలిపారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద స్త్రీలపై జరిగే హింసకు వ్యతిరేకంగా పక్షోత్సవాలను స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా



ఆమె మాట్లాడారు.మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా 16 రోజులు కార్యక్రమాలు గ్రామ మండల స్థాయిలో నిర్వహి స్తున్నట్లు తెలిపారు గ్రామస్థాయి గృహహింసనిరోధక కమిటీలు, రకరకాల సమావేశాలు పాటలు, ఆటల ద్వారా మహిళలపై జరిగే హింసను వ్యతిరేకిస్తూ, పని ప్రదేశాలలో జరిగే హింసను వ్యతిరేకిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనాభాలో సమభాగంగా ఉన్న మహిళల పట్ల నేటికీ సమాజంలో వివక్ష కొనసాగడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రామచంద్రయ్య, బి.సుదర్శన్, బి.జహంగీర్, శివలింగం, స్వరూప, లావణ్య, శోభ, సుమలత, మంజుల, కవిత పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనాలు అందజేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మెనూ ప్రకారం అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని టేకులసోమారం ప్రభుత్వ




ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను ఆయన పరిశీలించారు.నిర్వాహకులు నాణ్యమైన భోజనాలు సరఫరా చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన కూరగాయలు, వంట సరుకులతో విద్యార్థులకు భోజనాలు అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. సమీకృత పాఠశాలకు స్థల పరిశీలన మండలంలోని రెడ్లరేపాక పరిధిలోని మణిగండ్ల గుట్ట ప్రాంతాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయనున్న సమీకృత పాఠశాలకు స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై బీజేపీకి నమ్మకం లేదు

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంపై బీజేపీకి నమ్మకం లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని తెలిపారు.భారతీయ సంస్కృతికి



ఎటువంటి సంబంధం లేదని గతంలో చాలా సందర్భాలలో బీజేపీ నాయకులు అన్నారని, ప్రజల దృష్టిని మళ్లించి అధికారంలోకి రావడానికి తప్ప రాజ్యాంగం మీద ఎటువంటి నమ్మకం బీజేపీకి లేదని ఆరోపించారు.నరేంద్ర మోడీ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.1993లో ఆర్ఎస్ఎస్ ఒక వైట్ పేపర్ రిలీజ్ చేసిందని, చెత్త కుప్పగా పేర్కొందన్నారు.2000 సంవత్సరంలో అటల్ బీహార్ వాజ్‌పేయి ప్రభుత్వంలో ఒక జాతీయ కమిషన్ ఏర్పాటు చేసి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో మార్పులు తీసుకురావాలని రాజ్యాంగంపై నమ్మకం లేదని మాట్లాడారని చెప్పారు.2000 సంవత్సరంలో కే.సుదర్శన్ ఆర్ఎస్ఎస్ చీఫ్ రాజ్యాంగానికి భారతీయ సంస్కృతికి ఎటువంటి సంబంధం లేదు భగవద్గీత నుండి కొన్ని అంశాలను రాజ్యాంగంలో చేర్చాలని కోరారన్నారు.2017 సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ అంబేద్కర్ బ్రిటిష్ సంస్కృతితో భారత రాజ్యాంగాన్ని తయారు చేశారని విమర్శించారని చెప్పారు.దేశంలో రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూలుస్తూ బీజేపీ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిందన్నారు.

చారిత్రక కట్టడాలు, నాగరికతను పరిరక్షించుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

చారిత్రకమైన కట్టడాలను నాగరికతల పరిరక్షించుకోవడం నేటి తరానికి ఆవశ్యకత ఉందని వాటిని పరిరక్షించుకోవాలని ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం వారసత్వశాఖ ఆధ్వర్యంలో భువనగిరి ఖిల్లా వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రకమైన కట్టడాలను కాపాడుకుంటూ భవిష్యత్‌తరాలకు అందించాలని కోరారు. రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ భువనగిరి, రాచకొండ వారసత్వ కట్టడాల గొప్పతనాన్ని కీర్తించారు.పురావస్తు ప్రదర్శనశాలలో శాఖ ఉపసంచాలకులు నాగలక్ష్మి మాట్లాడుతూ వాసత్వంగా వస్తున్న సంస్కృతి సంప్రదా



యాలను చారిత్రక కట్టడా లను పరిరక్షించుకునే బాధ్యత అందరిదని ఆ కట్టడాలు ఆ సంప్ర దాయాలు అలనాటి రాచరిక, చరిత్ర ఇతి వృత్తానికి నిదర్శంగా నిలుస్తు న్నాయన్నారు. భవిష్యత్ తరాలకు అందించుకునేందుకు వాటిని సంరక్షించుకోవాలని కోరారు, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పర్వతారోహకురాలు పడమటి అనిత, హెరిటేజ్ కమిటీ సభ్యులు జంపాల అంజయ్య గారు, దిడ్డి బాలాజీ,టీచర్స్ శ్రీధర్‌సార్, శ్యాం, జ్ఞానేశ్వరి ,వివిధ పాఠశాలల సిబ్బంది, భువనగిరి ఖిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం నవంబర్ 27, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

● డా.మల్లు గౌతమ్‌రెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

డిసెంబర్ 2 3 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని వినోభానగర్ లో ఇంటింటికి కరపత్రం పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2న ఎన్ఎస్పి క్యాంపులో జరిగే మహా ప్రదర్శన భారీ బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రజలు అన్ని విధాల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య ముత్తిరెడ్డి కుంట ఉమ్మడి శాఖ కార్యదర్శి పల్లా భిక్షం, కోడిరెక్క నాగరాజు, ఉబ్బపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈకార్యక్రమంలో భాగంగా మండలంలోని పల్లెగుడం వెంకిర్యాల, రాఘవపురం, పడమటి సోమవారం, రుద్రవెల్లి, చిన్నరావులపల్లి, బట్టుగుడెం, గుర్రలదండి, మాదారం, సిరివెనుకుంట, అన్నంపట్ల, జైనపల్లి, గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిధుల ద్వారా సీసీరోడ్డు నిర్మాణపనులను చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోలి పింగళిరెడ్డి, పొట్టోల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలకృష్ణగౌడ్, గోలి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, కాసుల ఆంజనేయులుగౌడ్, చెరుకు అచ్చయ్యగౌడ్, గడ్డం వాసుదేవరెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో..

సమగ్ర విధానాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర విద్యా కమిషన్ ఏర్పాటు

- తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరు మురళి
- ప్రభుత్వం ఇటీవల విద్యాశాఖలో పేను మార్పులు తెచ్చింది
- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మౌలిక సదుపాయాల కల్పన, బడ్జెట్ కేటాయింపుతో,రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పటిష్టం

ప్రజాభిప్రాయంలో పలువురు విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపక, ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, బడ్జెట్ కేటాయింపు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సిలబస్ మార్పు, శిక్షణ, నైపుణ్యాలతో కూడిన విద్య ఇచ్చినప్పుడే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పటిష్టమవుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు .మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ విద్యపై నిర్వహించిన ప్రజాభిప్రాయానికి పలువురు విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపక, ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు, ప్రాథమిక విద్య నుండి మొదలుకొని యూనివర్సిటీ విద్య వరకు ప్రొఫెసర్లు, తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరై ఆయా స్థాయిలలో విద్యను పటిష్టం చేసేందుకు వారి అభిప్రాయాలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరు మురళి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా చైర్మెన్ ఏ.మురళి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమగ్ర విధానాన్ని అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ నుఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాలలో, వివిధ స్థాయిలలో అందరి అభిప్రాయాలను తీసుకుంటున్నామని, కళాశాలలు, పాఠశాలలు సందర్శించి యూనియన్లు, మేధావులు, విద్యావేత్తలతో అభిప్రాయాలను తీసుకుంటున్నట్లు చెప్పారు.

ప్రభుత్వం ఇటీవల విద్యాశాఖలో పేను మార్పులు తెచ్చింది

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాగతోపన్యాసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో విద్యాశాఖలో పేను మార్పులు తీసుకొచ్చిందని, ఇందులో భాగంగా విద్యార్థుల మేస్ చార్జీలను 40శాతం పెంచిందని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, భోజనాన్ని అందించేందుకు రాష్ట్రస్థాయి నుండి బహుళ క్రమశిక్షణ బృందాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా నల్గొండ జిల్లాలో సైతం వివిధ శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేశామని, వారు ఎప్పటికప్పుడు పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించామన్నారు.

విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ తన పని తాను చేస్తుందని, అభిప్రాయాలను, సూచనలను సేకరించి ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు.



విద్యా వ్యవస్థను పునర్ నిర్మించేందుకు విద్యా కమిషన్

విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ వెంకటేష్ విద్యా వ్యవస్థను పునర్ నిర్మించేందుకు విద్యా కమిషన్ తరపున కృషి చేస్తామని, విద్యార్థి కేంద్ర బిందువుగా తాము అభిప్రాయాలను అన్నింటిని సేకరిస్తున్నట్లు తెలిపారు .మరో సభ్యురాలు జ్యోత్స్న రెడ్డి మాట్లాడుతూ విద్యా కమిషన్ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో వివిధ జిల్లాల నుండి ఆయా వర్గాల నుండి వచ్చిన అభిప్రాయాలను అన్నింటిని సేకరించి ఏ అంశాలలో అభివృద్ధి చేస్తే విద్య వ్యవస్థ పటిష్టమవుతుందో అందుకు తమ సూచనలు ఉంటాయని తెలిపారు. విద్యావిధానంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు విద్య పటిష్టత కొరకు ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఓఎస్ డి ప్రొఫెసర్ అంజిరెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల స్థాయిలో అఫ్లియేటెడ్ కాలేజీలు నడపడానికి సపోర్టెడ్ స్టాఫ్ ను ఇవ్వాలన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ చైర్మెన్ గోనారెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో కళాశాలలకు యుజిసి నుండి నిరంతరం గ్రాంట్స్ వచ్చే విధంగా చూడాలన్నారు.ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ మాట్లాడుతూ యు జి సి నుండి రెగ్యులర్ ఫండ్స్ విడుదల చేయాలన్నారు.ఎన్జీ కళాశాల విద్యార్థి తండ్రి కనకయ్య మాట్లాడుతూ కళాశాలల్లో సరైన ఫ్యాకల్టీ తో పాటు, ల్యాబ్ లు, కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి సంవత్సరం ప్లేస్మెంట్స్ ఇవ్వాలని సూచించారు . డాక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధ్యాపకులతో పాటు, గెస్ట్ టీచర్స్ కు ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని, దానివల్ల విద్యలో నాణ్యత పెరుగుతుందని, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచాలని, యూనివర్సిటీ స్థాయిలో పరిశోధన పనులపై దృష్టి సారించాలని, మల్టీ డిస్పెనరీ కోర్సులు ఏర్పాటు చేయాలని సూచించారు . ఇంటర్మీడియట్ విద్య పై జరిగిన అభిప్రాయం లో భాగంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోకుండా ఉండేందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. నార్కెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలన్నారు. గవర్నమెంట్ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలోనే మూల్యాంకనం అనేది ఉండాలన్నారు . నాగార్జునసాగర్ జూనియర్ కళాశాల లెక్చరర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఇంటర్లో సంస్కరణలు చాలా అవసరం. కోర్స్ మొత్తాన్ని పునర్నిర్మించాన్నారు. గృహిణి ఉజ్వల మాట్లాడుతూ గేస్ట్ లెక్చరర్స్ తో పాటు, కాలేజీలో పని చేసే అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుండి శాంతి మాట్లాడుతూ తాము చదువుకునేందుకు ఉన్నత విద్యా స్థాయిలో ప్రత్యేకించి ఉన్నత పాఠశాలలో ల్యాబులు ,కంప్యూటర్లు, లైబ్రరీ, ప్రయోగశాలలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి ఏర్పాటు చేయాలని అన్నారు. మరో విద్యార్థి అవినాష్ మాట్లాడుతూ సిలబస్ ను మార్చాలని ,మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అప్డేట్ ఇన్ఫర్మేషన్ తో సిలబస్ ఉండాలని, ప్రత్యేకించి పాఠశాలల సమయాన్ని తగ్గించాలని, ప్రాక్టికల్స్ పెట్టాలని సూచించారు. నస్రత్ అఫియా మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్లో విద్య నాణ్యతను పెంచాలని, కంప్యూటర్ నాలెడ్జ్ పెంచాలని, వోకేషనల్, స్కిల్ కోర్సులు పాఠశాల స్థాయి నుండి ప్రవేశపెట్టాలని, లైబ్రరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి నస్రీన్ మాట్లాడుతూ ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్స్ విద్య ఉండాలన్నారు. బీఈడీ విద్యార్థిని జయ మాట్లాడుతూ లైబ్రరీలు, సౌకర్యాలు కల్పించాలన్నారు . బొట్టుగూడ పదవ తరగతి విద్యార్థి మారుతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తో పాటు, స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలన్నారు.డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాపయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యను అప్‌డెట్ చేయాలని సూచించారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని ,విద్యార్థులకు అల్పాహారం ఇవ్వాలన్నారు. ఎంపీపీ ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ ప్రైమరీవిద్యను బలోపేతం చేయాలని సూచించారు.డివిఎస్ ఫణికుమార్ మాట్లాడుతూ హై స్కూల్ స్థాయి వరకు మౌలిక సదుపాయాలు పెంచడం ,విద్యలో సిసి విధానాన్ని తీసివేయడం, సిలబస్ ను సమీక్షించడం చేయాలన్నారు.డైట్ కళాశాల నుండి నరసింహ మాట్లాడుతూ ప్రతి డైట్ కళాశాలలో డిపిఈఎస్ కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు .రాష్ట్ర మోడల్ స్కూల్స్ అధ్యక్షులు జగదీష్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

● రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ పోరాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిలం విధానాలు నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపుమేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయం ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పనిదినం ట్రేడ్ యూనియన్ వంటి హక్కులు రద్దవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులందరికీ పూర్తిగా రుణాలను మాఫీ చేయాలని కోరారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంటల బోనస్ ఇవ్వాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని, బీమా పథకం రైతులకు కౌలు రైతులకు వర్తింపజేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నేబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, మండల నాయకులు కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజు, మునికుంట్ల లెనిన్, బోళ్ల వెంకన్న, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు నకిరేకంటి రాము, గాదే ఎల్లయ్య, గుండాల ప్రసాద్, రాసాల రమేష్, దోమలపల్లి నరసింహ, కుమారస్వామి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నాగభూషణం నిబద్ధతకు ప్రతిరూపం

● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నియమ నిబద్ధతకు నాగభూషణం ప్రతిరూపమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జనగాం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణిత ఉపాధ్యాయులు అందోజు



నాగభూషణం ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆందోజు నాగభూషనం-ఉమారాణి దంపతులను శాలువా, పూలమాలలు వేసి మెమెంటోతో ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం నిర్వహించిన సన్మాన సభలో నర్సిరెడ్డి మాట్లాడారు. నిజాయితీగా నిబద్ధతో పనిచేసే నాగభూషణంలాంటివ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారన్నారు.విద్యార్థులను తన కూతుర్లు,కొడుకులుగా భావించి వారి అభ్యున్నతిని ఎంత కృషి చేసేవాడు అన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి ఉచితంగా బోధన చేయడమే కాకుండా గ్రామంలో యువకులు ఏర్పాటు చేసిన కాలోజి గ్రంథాలయం నిర్వహించడం అభినందనీ యమన్నారు. ప్రభుత్వ విద్యావిధానంలో మార్పులు రావాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చెందాలన్నారు.దీనిపై ప్రభుత్వం తగిన ఆలోచన చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తుల ఉదయ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిర్యాల దామోదర్,ముక్కేర్ల యాదయ్య, నారాయణపురం మండల ఎంఈఓ గోలి శ్రీనివాస్,ఉద్యోగ సంఘాల మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, చలపతిరెడ్డి,విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్,అర్చకులు కూరెల్ల నరసింహ చారి,పెన్షనర్ సంఘ నాయకులు కానుగుగుల వెంకటయ్య,మోటే సత్తయ్య, నాగభూషణం కుటుంబసభ్యులు జంగయ్య, కిశోర్, బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, మిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కేసులు, పిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు

● ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేసి పిర్యాదులపై త్వరగా స్పందించాలని యస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన నెలవారి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్ లు, తనిఖీలు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. ర్యాగింగ్ నిరోధక చట్టాల గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. అపరిచితులు ఎవరైనా ఫోన్ చేసి విరాళాలు, బహుమతులు ఇస్తాం అంటే నమ్మివద్దని కోరారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు.మహిళా భద్రత, రక్షణకు సంబంధించి షీటీం అవగాహన పోస్టర్లను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కార్యాలయం లో ఆవిష్కరించారు. మహిళా భద్రత రక్షణ విషయంలో జిల్లాలో షీటీం పోలీస్ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. కోదాడ, సూర్యాపేట సబ్ డివిజన్‌ల పరిధిలో షీ టీం ఆధ్వర్యంలో మహిళా, విద్యార్థుల భద్రత, చట్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ రవి ,డి.సి.ఆర్.బి డిఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాస రావు,ఏ.ఆర్ డిఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, సురేందర్ రెడ్డి, రజిత రెడ్డి, రాము, రామకృష్ణా రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, చరమంద రాజు, లక్ష్మీనారాయణ, యసైలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పురాతన భవనం కూల్చివేత



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన పురాతన ప్రభుత్వ ఆసుపత్రి బిల్డింగ్‌ను మంగళవారం అధికారులు జేసీబీ సహాయంతో కూల్చివేశారు. ఇటీవలే ఈ భవనం వెనకాల నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణం చేశారు. నూతన భవనాని అడ్డుగా వున్న ఈ పాత భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని అందుబాటులోకి తేవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు పలుమార్లు జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తెచ్చారు. స్పందించిన అధికారులు భవనాన్ని కూలగొట్టే చర్యలను ప్రారంభించారు. ఈ భవ నానికి ఎంతో పురాతన చరిత్ర కలిగి వుంది. 60 ఏళ్ల క్రితం జమిందార్ రాజానాయని వెంకటరంగా రావు బహదూర్ తన విశ్రాంతి భవనాన్ని మునగాలలో నిర్మించుకున్నారు. జమిందారి వ్యవస్థ అనంతరం ప్రభుత్వం మునగాలకు ప్రభుత్వ ఆసుపత్రిగా మంజూరు చేసింది. సుదీర్ఘ కాలం బిల్డింగులో వైద్య సేవలు అందించారు. రానురాను అట్టి బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో కూల్చి వేసే పనులు చేపట్టారు.

విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక రైతు వ్యతిరేక బిల్లులను విద్యుత్ బిల్లులను రద్దు చేయాలని అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డీఎ వో ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు అనంతరం ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి చింతకాయల రాము నాయకులు మేకల నాగేశ్వరరావు ఎడ్ల విజయ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు సింగరేణి కి సొంత గనులను తీసుకునే అధికారం ఇవ్వాలన్నారు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెన్షన్ను 10000 ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు చిట్యాల అమర్నాథరడ్డి ఎడ్ల విజయ్ మద్దం నాగేందర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మద్దిరాల

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉదయం సాయంత్రం స్నాక్స్ అందించాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని పోలుమల్ల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని త్వరితగతిన ధాన్యం కాంటాలను వేగవంతం చేసి రైతుల ఖాతాలో డబ్బులు పడే విధంగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి అప్పారావు మండల స్పెషల్ ఆఫీసర్ నాగయ్య తాహసిల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి కేజీబీ స్పెషల్ ఆఫీసర్ తేజశ్రీ పాల్గొన్నారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

డిసెంబర్ మాసంలోనే కొత్త రేషన్ కార్డులు,పెన్షన్లు ప్రభుత్వం మంజూరు చేయనుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.మంగళవారం



మండలకేంద్రంలో 10 లక్షల రూపాయలు నిధులతో సీసీరోడ్డుపనులను, 11 కోట్ల 30 లక్షల రూపాయలతో యావపూర్ నుండి తూముకుంట వరకు బీటీ రోడ్డు, పనులను పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకి 25 రోజులలోనే రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. డిసెంబర్ మాసంలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని బొమ్మలరామారం అంటేనే తనకు సెంటిమెంట్‌తో కూడిన బంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ రాజేష్ పైలట్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్, శ్రీరాములనాయక్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు సునీత, రాజునాయక్, గట్టయ్య, శ్రీనివాస్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీహరినాయక్, హేమంత్‌రెడ్డి, జంగారెడ్డి,చీరసత్యనారాయణ, శంకర్‌నాయక్, వెంకటేష్‌గౌడ్,తునికి మహేష్, నాశమైన వెంకటేశం, కనకరాజు, స్వామినాయక్, రెడ్డినాయక్, పాల్గొన్నారు.

పత్తిని కొనుగోలు చేయాలి

● సీపీఐ(ఎం) మండలకార్యదర్శి వేములభిక్షం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పత్తి వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలకేంద్రంలోని సిద్దేశ్వర పత్తి మిల్లులో ఈనెల 4 నుంచి ప్రభుత్వం సీపీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభించిందన్నారు. మంగళవారం రైతులు పత్తిని అమ్మేందుకు పత్తి కొనుగోలుకేంద్రం వద్దకు వచ్చిన రైతుల నుంచి మిల్లు యజమానులు పత్తి కొనుగోలు చేయకపోవడంతో మోత్కూర్- భువనగిరి ప్రధాన రహదారిపై పత్తి కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పత్తి అమ్మేందుకు కోసం వివిధ గ్రామాల నుంచి అద్దె వాహనాల్లో పత్తిని తీసు కొచ్చిన రైతులకు పత్తి కొనుగోలుచేయకపోవడంతో వాహనాల కిరాయిలు భారంగా మారుతాయ న్నారు.అప్పులు తెచ్చి మరి పత్తి పంట సాగు చేసిన రైతులకు పత్తి కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి పత్తిని కొనుగోలు చేయాలని పత్తిని కొనుగోలు చేయని యెడల రైతులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మికసంఘం మండల అధ్యక్షులు తుమ్మల సత్యనారాయణరెడ్డి, రైతులు కోలసత్తయ్య, నర్సిరెడ్డి, మధు, శ్రీరాములు, సత్తమ్మ అండమ్మ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



డిసెంబర్ 2 బహిరంగ సభకు తరలిరండి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



డిసెంబర్ 2 న సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో జరగబోయే ప్రజా బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం బహిరంగ సభ పోస్టర్‌ను పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ లో బహిరంగ సభలో నియోజకవర్గంలో పాటు నల్లగొండ జిల్లాలో నలుమూలలో ఉన్నటువంటి పేద ప్రజలు,బడుగు బలహీన వర్గాల ప్రజలు, కార్మికులు, కర్శకులు,విద్యార్థులు, యువజనులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ప్రజా సమస్యలే పరిష్కారమే ముఖ్య జెజెండాగా ఆ బహిరంగ సభలో నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినహామీల నెరవేర్చడం కోసం అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం జరగబోయే ప్రజా ఉద్యమాలకు బహిరంగ సభ వేదిక కానుందన్నారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, మల్లు గౌతమ్ రెడ్డి, బావుండ్ల పాండు, వినోద్‌నాయక్, పరశురాములు,రామారావు, దయానంద్, యేసు, వెంకటరెడ్డి,దేవయ్య పాల్గొన్నారు.

మహిళలపై హింసను అరికట్టండి

● ప్రసూతి వైద్య నిపుణుల సంఘం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాపోలు మంజుల

నవతెలంగాణ-నకిరేకల్



మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యం కావాలని ప్రసూతి వైద్య నిపుణుల సంఘం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రాపోలు మంజుల పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని శాస్త్ర పాఠశాలలో యుఎన్ఓ, ఫాక్సి పిలుపుమేరకు మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 25 నుండి డిసెంబర్ 10 వరకు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని కోరుతూ ప్రజల్లో అవగాహన సదస్సులను, ర్యాలీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మహిళలపై రోజురోజుకు శారీరకంగా, మానసికంగా హింస పెరుగుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని కోరారు. యువత, బాల బాలికలకు హింసపై అవగాహన కల్పించడం ద్వారా కొంతవరకైనా హింసను నిర్మూలించవచ్చన్నారు. అనంతరం మహిళ హింసకు వ్యతిరేకంగా పాఠశాలలో వ్యక్తత్వ, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరితా రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నాంపల్లి

మండలంలో మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పలు అభివృద్ధి కారక్రమాలను ప్రారంభించారు. మండలంలోని దేవత్ పల్లి గ్రామంలో నాగార్జునసాగర్ హైవే దేవత్ పల్లి గేటు నుండి శర్భాపురం గ్రామం వరకు 4 కోట్ల 35 లక్షలతో నిర్మించిన 5.7 కిలోమీటర్ల బీటీ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా నాంపల్లి పట్టణంలోని గుర్రంపోడు రోడ్డు నుండి కస్తూరిబా బాలికల విద్యాలయం వరకు 15 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం నాంపల్లి గ్రామ పంచాయతీ సమీపంలో నర్సరీని ప్రారంభించారు. పట్టణ కేంద్రంలో ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటారు ఎన్ని బ్రతికి ఉన్నాయి అని ఉపాధి హామీ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, పూల వెంకటయ్య పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, గజ్జల శివారెడ్డి, పానగంటి వెంకటయ్య, ఏరెడ్ల నారాయణరెడ్డి, అంగిరేకులపాండు, సంఘం గణేష్, తహసిల్దార్ గుగులోతు దేవసింగ్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | నవంబర్ 27, 2024 | www.navatelangana.com

ఇంటర్నెట్ బ్యాంకింగ్‌పై జాగ్రత్తలు వహించాలి

- ఎస్బీఐ నల్గొండ జిల్లా ఏవో, డీజీఎం వినోద్ కుమార్ సింహ



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలపై జాగ్రత్తలు వహించాలని ఎస్బీఐ బ్యాంక్ నల్గొండ జిల్లా ఏవో, డిజీఎం వినోద్ కుమార్ సింహ అన్నారు. మంగళవారం స్థానిక కిరాణం ఫ్యాన్సీ మర్చంట్‌లో ఎస్బీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీల్లో భాగంగా పాస్వర్డ్ తరచూ మార్చాలని వినియోగదారుడి ఐడీ పాస్వర్డ్ లేదా పిన్ ఎప్పుడు బహిర్గతం చేయవద్దన్నారు. మనకు తెలియకుండానే ఏదైనా లావాదేవీలు జరిగితే వెంటనే యూపీఐ సేవలను తక్షణమే నిలిపివేయాలన్నారు. తక్షణమే 1930 సైబర్ క్రైమ్ కు సమాచారం అందజేయాలన్నారు. ఎస్బీఐ బ్యాంకు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వై ఉపేంద్ర భాస్కర్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, సెక్రెటరీ ఎస్కే అబ్దుల్లా పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ గిరిధర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-నూతనకల్



నూతనంగా నియమించబడిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం మండల కేంద్రంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలిపారు సన్మానించిన వారిలో ఓరుగంటి రామ కిషన్ రావు, దరిపెల్లి వీరన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, అనంతుల శ్రీనివాస్, కూసు వెంకన్న బత్తుల వెంకటనర్సు బొడ్డుపల్లి అంజయ్య ఇరుగు కిరణ్ కుమార్ బంటు క్రాంతి, మధు, తదితరులు ఉన్నారు.

మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ - చండూరు

మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలోజరిగిన వ్యవసాయ కార్మిక సంఘం చేతివృత్తుదారుల సమస్యలపై మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేనేత వృత్తులు కోనరిల్లాయని ప్రభుత్వ విధానాల ఫలితంగా వృత్తులు దెబ్బతిని ఉపాధిని కోల్పోయిన చేతివృత్తదారులను వీధిన పడేసిన దుస్థితి భారతదేశ వ్యాప్తంగా ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి ఏమి చట్టాన్నికి కేంద్రంలో నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నేరుగారిస్తుందని క్రింద ప్రభుత్వ కుదింపు మూలంగా వ్యవసాయ పేదలు చట్టానికి దూరం అవుతున్నారని తెలిపారు. 5కోట్ల80 లక్షల మంది లబ్దిదారులు, రెండు కోట్ల రేషన్ కార్డుల రద్దు అన్యాయం. ఆకలి చావుల పెంపుకే ఆధార్ ప్రామాణికం రాజ్యాంగ , ఉల్లంఘనేనని తెలిపారు. ఉపాధి నిధుల తగ్గింపు మరింత పేదరికం పెంచడానికి పెద్దలకు రాయితీలు పేదలకు మొండి చేయి చూపడమేనని. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో, మూడవసారి



అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలను కొట్టి పెద్దలకు పెట్టే విధానాలను మరింత పెంచిందనీ, ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు చేస్తోందన్నారు. చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం మాట్లాడుతూ వృత్తి రక్షణకై వృత్తిదారులు ఉద్యమించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన వృత్తిదారుల బ్రతుకులు నాశనం చేసే పద్ధతుల్లో ఉందని విమర్శించారు 5 కోట్ల 80 లక్షల మంది ఇపుడు రేషన్ కార్డులు కలిగిన లబ్దిదారులను రెండు కోట్ల రేషన్ కార్డను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈది పచ్చి దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల మంది వలసలు వెళ్తున్న తరుణంలో వాటిని ప్రభుత్వం పట్టించుకోకుండా రద్దు చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ ప్రామాణికంగా తీసుకోవద్దని స్వయాన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం బీజేపీ అమలు జరపలేదని, రాజ్యాంగ ఉల్లనకు పాల్పడుతుందని వారు విమర్శించారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పదాలకు పథకాలకు ప్రామాణికంగా ఉన్న రేషన్ కార్డును తీసివేయడం అంటే పేదరికాన్ని, దారిద్యాన్ని పెంచే విధానాలు కావా అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాలలోఆహార భద్రత కు కేంద్ర బడ్జెట్ లో నిధులు భారీ మొత్తంలో తగ్గిస్తున్నారు. 2.70 లక్షల కోట్ల నుండి 2 లక్ష కోట్లకు అంటే 70 వేల కోట్లు ఇపుడు ఆహార భద్రత కు ఈ సంవత్సరం బడ్జెట్ కోత విధించారని తెలిపారు.. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు తెలియజేస్తూ ఫుడ్ కూపన్స్ పేరుతో నగదు బదిలీ తీసుకురావడానికి యోచిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు కర్నాటి వెంకటేశం, సిఐటియు నాయకులు కే నగేష్, గీత సంఘం నాయకులు పెదగాని నరసింహ, రైతు సంఘం మండల నాయకులు అచ్చిన శ్రీనివాస్, వృత్తి సంఘాల నాయకులు, అచ్చిన బీరప్ప జేరుపోతుల ధనంజయ గౌడ్,వల్లూరు శ్రీశైలం, రబ్బాని, చంద్రయ్య, టేకుమట్ల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ముందువరుసలో ఉంచుతా

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్



తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ నిర్మించుకొని దాన్ని సద్వినియోగం చేసుకొని కాపాడుకోవాలన్నారు. ఏడాదిలోపు బునాదిగాని కాలువ పనులను పూర్తి చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గంలో 168 కిలోమీటర్ల మేర రోడ్లు వేయాలని కోరానన్నారు. పాటిమట్ల, సదర్‌షాపురం, చిన్నపడిశాల జానకిపురం, చిర్రగూడూరు వరకు రోడ్డు వేయాలని ప్రతిపాదనలు పంపామన్నారు. పాటిమట్ల గ్రామంలో 98 హరిజన కుటుంబాలకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ కుటుంబాల పేర్లు పోయాయని, దీంతో కలెక్టర్ తో మాట్లాడానని ఇప్పుడు వచ్చే జనాభా లెక్కల్లో ఆయా కుటుంబాలను లెక్కల్లోకి తీసుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ పేలాపూడివెంకటేశ్వర్లు, జిల్లా ప్రత్యేక అధికారి యాదయ్య, ఎపిఐడీసీమాజీ, డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు, వంగాల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగానికి రక్షణ ఏది ?

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురములు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుతం భారతదేశంలో పరిస్థితిని చూస్తే రాజ్యాంగానికి తక్షణ కరువైందని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురములు ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలోని సాంఘీక సంక్షేమ వసతి గృహంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పీఠిక పఠనం విద్యార్థులతో చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వాలు అవలంబిస్తున్న తిరు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కనీస రక్షణ లేకుండా పోతుందని భారత రాజ్యాంగం పట్ల ప్రస్తుత సమాజానికి అవగాహన ఎంతో అవసరమని ఆయన తెలిపారు. భారతదేశంలో ప్రజాప్రతినిధులు భారత రాజ్యాంగం పట్ల ఎన్నికై రాజ్యాంగం పైన ప్రమాణం చేసి ఇప్పుడు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే పరిస్థితిలో ఉందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య మాట్లాడుతూ దళితుడు రాజ్యాంగం రాసిన ఈ దేశంలో దళితులకు కనీస రక్షణ లేకుండా పోయిందని బిజెపి ప్రభుత్వం దళితుల పైన ఊచకోత కొయిస్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సీనియర్ నాయకులు బొంగరల వెంకయ్య, జిల్లా నాయకులు బొంగరాల వెంకటయ్య, దైద దేవయ్యవెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి


ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవ తెలంగాణ -క్లాక్ టవర్



ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచాలని, పాఠశాలల్లో కనీస వసతుల్లేవని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్పందన కిరణ్, నవదీప్ మున్నా సాయి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన చికిత్సకు పుష్పగిరి ఆస్పత్రికి



నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నుండి 40 మంది మంగళవారం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ పుష్పగిరి హాస్పటల్ కు బయలుదేరారు. ఈ బస్సును స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పుష్పగిరి పిఆర్ఓ రాజేష్ తదితరులు ఉన్నారు. మండలంలోని మండలాపురం గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు దండి నాగేశ్వరరావు, దండి అంజయ్య తదితరులు ఉన్నారు.

ప్రజా ప్రభుత్వంలోనే పల్లెల ప్రగతి

- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

నవతెలంగాణ -హాలియా



రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం లోగ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని పంగవానికుంట గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న గ్రామ పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని అన్ని గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుజాత పీసీసీ డెలికేట్ కర్నాటి లింగారెడ్డి హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ పంచాయతీరాజ్ డి ఈ రామాంజనేయులు ఏఈ సైదులు ఇంఛార్జి ఏపీవో ప్రవీణ్, తేరా రంగారెడ్డి, నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేటలో 96శాతం సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి

- ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 9 నుండి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన(సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వే మండలంలోని అన్ని గ్రామాలలో 96శాతం పూర్తయిందని స్థానిక ఎంపీడీవో భూక్యా యాకుబ్‌నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాల్లో సర్వే నిర్వహించామన్నారు. అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న కుటుంబాల సర్వే కానందున అలాంటివారు ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యదర్శులను సంప్రదించి సర్వేలో వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామాలలో ఈ విషయమై (డప్పు చాటింపు) టాంటాం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబం సర్వే చేయించుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



- కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పబ్బు రాజుగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి పబ్బు రాజుగౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో మున్సిపాలిటీలోని 20 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం వార్డులవారిగా కార్యకర్తలు కృషిచేయాలని తెలిపారు. రానున్న గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్‌వెన్‌రెడ్డి రాజు, మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు తిరుపతి రవీందర్, ఎమ్‌డి.బాబాషరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, కోరగోని లింగస్వామి, బండమీది మల్లేశ్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణ, సందగల్ల సతీశ్, పందుల రాజేశ్‌గౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి, కల్లెం దయాకర్‌రెడ్డి, కేతరాజు అచ్చయ్య, బొంగు జంగయ్య, దేప రాజు పాల్గొన్నారు.



రజకులకు ప్రభుత్వ ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయాలి

- రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-భువనగిరి

రజకులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి పెన్షనర్‌భవన్‌లో జిల్లా రజక వృత్తిదారుల సంఘం సదస్సు బాతరాజు దశరథ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రజకవృత్తిదారులకు ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పొందుపరిచిన రజకులకు రూ: 10 లక్షల ఆర్థిక సహకార పథకం, ప్రతి జిల్లాకు రూ: 10 కోట్లతో మోడరన్ లాండ్రీలు ఏర్పాట్లకు చేస్తామని, రజక ఫెడరేషన్ కు పాలకవర్గం ఏర్పాటు యాట రూ.100 కోట్ల బడ్జెట్ అందిస్తామని, రజక సొసైటీలను బలోపేతం చేస్తామని, రుణ సదుపాయం కల్పిస్తామని, ఇచ్చిన వాగ్దానాలన్నింటిని సంవత్సరం కావస్తున్నా ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆశయ్య విమర్శించారు. రజక వృత్తి దారుల పై జరుగుతున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు ,కుల వివక్ష అరికట్టడానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని గత ఎన్నికల సందర్భంగా కోరగా ప్రభుత్వం రక్షణచట్టం చేస్తామని చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 6గ్యారంటీల పథకంలో ఇందిరమ్మ ఇండ్లు,బలహీనవర్గాలు అందరికీ స్థలాలు ఇల్లు నిర్మిస్తామన్న వాగ్దానాన్ని ఇంతవరకు ప్రభుత్వం ఆచరించకపోవడాన్ని విమర్శించారు. కావున ప్రభుత్వం రజకులకు ఇచ్చిన వాగ్దానాలు అమలుకు భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ మాటూరి బాలరాజు, రజక వృత్తిదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్,జిల్లా నాయకులు వడ్డెమాను బాలరాజు,అవనిగంటి స్వామి,బొడ్డుపల్లి మైసయ్య, ఎలిమినేటి నగేష్ , నాగపురి శ్రీనివాస్, వడ్డేమాను రవి, బొడ్డుపల్లి సతీష్,ముదిగొండ కృష్ణ, మెతుకు అంజయ్య, పొన్న ఉప్పలయ్య, పెడకంటి లింగస్వామి, దాల్శీరాం యాదగిరి పాల్గొన్నారు.

కార్మిక ప్రజా వ్యతిరేకి మోడీకి పాలించే హక్కు లేదు



నవతెలంగాణ-భువనగిరి

కార్మిక ప్రజా వ్యతిరేకి మోడీకి పరిపాలించే హక్కు లేదని, మోడీ వెంటనే గద్దె దిగాలనీ అఖిల భారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిషన్ మోర్చా ఎస్‌కెఎం జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు భువనగిరి రైల్వే స్టేషన్ నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ప్రిన్స్ చౌరస్తా వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రైతు సంఘం అల్ ఇండియా ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు నష్టం చేసే చట్టాలను తీసుకువచ్చిన చరిత్ర మోడీదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడి మోడీ మెడలు వంచిన చరిత్ర ప్రజా పోరాటానికి ఉన్నదని గుర్తుచేశారు..పార్లమెంట్ సాక్షిగా రైతు చట్టాలను రద్దు చేస్తానని చెప్పిన మోడీ నేటికి వాటిని రద్దు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు మాటూరు బాలరాజ్‌గౌడ్, కొల్లూరి రాజయ్య, జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,బీసీ సాధన సమితి జిల్లా కార్యదర్శి ఎశాల అశోక్ ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మంగ నర్సింహులు,కోమటిరెడ్డి చంద్రారెడ్డి ,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు,మాయకృష్ణ, బోడభాగ్య గడ్డం ఈశ్వర్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు కోళ్ల కృష్ణ, ప్రజ్ఞానాయక్ ,ప్రజాసంఘాల నాయకులు బబ్బూరి పోశెట్టి,దయ్యాల నరసింహ,పుప్పాల గణేష్,పోతరాజ్ జహంగీర్,పల్లర్ల అంజయ్య,దాసరి లక్ష్మయ్య,జిట్ట అంజిరెడ్డి,చిరబోయిన రాజయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, పంజాల మురళి, వంగాలనర్సింహారెడ్డి, చిరబోయిన కొమురయ్య పాల్గొన్నారు.

కార్మిక, కర్షకుల హక్కులపై పోరాడే జెండా ఎర్రజెండా

నవతెలంగాణ-పెన్ పహాడ్



కార్మిక, కర్షకుల హక్కులపై పోరాడే జెండా ఎర్ర జెండా అని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. మండలంలో వివిధ గ్రామాల కార్మికులతో మంగళవారం మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సిపిఐ(ఎం) జిల్లా 3వ మహాసభల సందర్భంగా ఈ నెల 29వ తేదీన సూర్యాపేట గాంధీ పార్కులో జరుగు బహిరంగ సభకు వివిధ రంగాల కార్మికులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, మండల నాయకులు అయితబోయిన సత్యం, నరసయ్య నాగరాజు, వీరస్వామి, వెంకన్న హమాలి సంఘం నాయకులు వెంకన్న, భిక్షం, శీను, జగపతి పాల్గొన్నారు.

చిలుకూరు: సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జై నరసింహ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, బుడిగం రామారావు యాదాల వీరస్వామి గద్దపాటి కిరణ్ కత్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

29న దీక్షా దీవస్‌ను జరుపుకోవాలి

- రాష్ట్రంలో విలన్ పాలన నడుస్తోంది: మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




నవ తెలంగాణ-సూర్యాపేట

ఈనెల 29న దీక్షా దీవస్‌ను బీఆర్‌యస్ శ్రేణులు ఘనంగా జరుపుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం బీఆర్‌యస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దీవస్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ చేసిన పాలన దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. ఇవ్వాళ రాష్ట్రంలో విలన్ పాలన నడుస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని విమర్శించారు. వచ్చే రోజుల్లో రాబోయేది కేసీఆర్ మాత్రమేనన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను తెచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని తెలిపారు. కడుపు కట్టుకొని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.కానీ మన నాయకుని పాలనను కాపాడుకోలేక పోయినమని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడు మళ్లీ మన గురించి చెప్పుకోవాలని కేసీఆర్ పోరాటపటిమను, గొప్పతనాన్ని, ఈతరం యువతకు తెలియజేయాలని కోరారు. ఉద్యమ నేపథ్యం, తెలంగాణ సాధన ను విడమరిచి చెప్పాలన్నారు.దీక్ష దివాస్ రోజు కేసీఆర్ దీక్ష కు సంభందించిన ఫొటో ప్రదర్శన చేయాలని ఉద్యమ జాపకల ను అవిష్కరించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కార్యక్రమ ఇంచార్జి జెడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ,.మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, మల్లయ్య యాదవ్. రవీంద్ర కుమార్, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహ రెడ్డి,నిమ్మల శ్రీనివాస్ గౌడ్, చెరుకు సుధాకర్,గుజ్జ దీపికా యుగేందర్ రావు,గోపగాని వెంకట నారాయణ గౌడ్,మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్,అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే కార్మికుల సంక్షేమం

- తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్



నవతెలంగాణ-తుంగతుర్తి

కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించేది బిఆర్ఎస్ పార్టీనేనని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సుంచు కావేరి భర్త నరసింహ(డ్రైవర్) గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కెసిఆర్ ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద బీమా నుండి మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. ఎంతోమంది డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయి,వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. బీమా కట్టుకోలేని వారి పరిస్థితిని గమనించి,డ్రైవర్ల సంక్షేమం కోసం 2015 సంవత్సరంలో కెసిఆర్ ఐదు లక్షల ప్రమాద భీమా అమలు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాజీ రాజ్యసభ సభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్చార్జ్ గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, గడ్డం సోమేష్, రాములు, సాయిలు, యాకూబ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు

నవ తెలంగాణ- నాగార్జునసాగర్



ఈనెల 23,24,25 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో కలవల గ్రామంలో 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 నెట్ బాల్ టోర్నమెంట్ లో నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. బాలికల విభాగంలో రెండవ స్థానం, బాలుర విభాగంలో మూడవ స్థానం సాధించారు. ఈ పోటీలలో ఎండి సభానూర్, బి.కీర్తన, బి మహేశ్వరి,జె.సుప్లవిరాజ్, ఎస్కే రిజ్వానా, పి. దీప్తి,బి.కరుణ జె.దివ్య ఆర్.సింధు, జె పృధ్వీరాజ్,ఎండి సైపుద్దీన్, పి. వెంకట సాయి కృష్ణ లు పతకాలు సాధించారు.వీరిని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ హెచ్ఎం సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, సిస్టర్ మతినా, పాఠశాల పిఈటి కిరణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

సంధ్య వరి విత్తనాలతో రైతులకు అధిక లబ్ది

పద్మశ్రీ దర్శనం మొగులయ్య

నవతెలంగాణ -హాలియా



నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి విత్తనాలతో రైతులకు అధిక లబ్ది చేకూరుతుందని పద్మశ్రీ దర్శనం మొగులయ్య అన్నారు. అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో నూజివీడు సీడ్స్ లిమిటెడ్ నిర్వహించిన 'మెగా ఫీల్డ్ విజిట్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు బాగుండాలంటే మంచి విత్తనాలు వాడాలని అధిక చలిని, ఎక్కువ ఎండను తట్టుకునే సామర్థ్యం వీటికి ఉంటుంది అని అన్నారు సంధ్య వరి విత్తనాలతో ఎకరానికి 45 బస్తాల వరకు దిగుబడి వస్తుందన్నారు. అనంతరం మేనేజర్ రాములు మాట్లాడుతుబరువైన విత్తనం, యాసంగిలోనూ తాలు కనిపించదన్నారు. ఇది చలితో పాటు అధిక వేడిని కూడా తట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో నూజివీడు సీడ్స్ అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ సైదులు, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బాలకృష్ణ, నరసింహ, మార్కెటింగ్ ఆఫీసర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇతర మార్కెటింగ్ సిబ్బంది, పంపిణీదార్లు ఈ స్థానిక, చుట్టుపక్కల ప్రాంతాల రైతులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన దండు లింగస్వామి

నవతెలంగాణ -మునుగోడు



మునుగోడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఇరుగు రవిని మంగళవారం కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి స్థానిక పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎస్సైని శాలువాతో సన్మానించారు.

మాదిగలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలి

నవతెలంగాణ -నకిరేకల్

మాదిగలకు న్యాయం జరగాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాధ్యతగల పౌరులుగా మెలగాలని, దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో ఎస్సీ వర్గీకరణ చేస్తారన్న నమ్మకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉందన్నారు. ఆయన వెంట మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు గుర్రం కోటేష్, గజ్జెల మల్లికార్జున్, కొండమిది గోవింద్ రావు, చిరుమర్తి రాజు, దేవరకొండ జోగు, గణేష్, నరేష్, నక్క మహేష్ పాల్గొన్నారు.

ప్రజా పాలన విజయోత్సాలపై కళాయాత్ర

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని ఖుద్దాభక్ష పల్లి గ్రామంలో ప్రజాపాలన కళాయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాకారుల బృందం సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మున్నయ్య,డిప్యూటీ తహశీల్దార్ తారక రామన్,పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శాలిగౌరారం : ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ఉత్సవాలు,రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాలుమండలం లో ఘనంగా జరిగాయి.మండల పరిధిలో ని అడ్లూరు గ్రామపంచాయతీలో ఫార్మేషన్ ఆఫ్ గ్రావెల్ రోడ్డు పని ని ఎంపీడీవో జ్యోతి లక్ష్మి ప్రారంభించారు. అదేవిధంగా అత్యధిక పని దినాలు చేసిన ఉపాధి కూలీకి,పల్లె ప్రకృతి వనం,బృహత్ పల్లె ప్రకృతి వనం లో మొక్కలు నాటారు. నలుగుర్ని సన్మానించారు. అనంతరం ఎంపిడివో కార్యాలయం లో సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పద్మ,ఏపీఓ జంగమ్మ,మాజీ వైస్ ఎంపిపి భూపతి అంజయ్య,ఎస్ సి సెల్ అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్, బోడ విజయ్,నిమ్మల కృష్ణయ్య,గరిగంటి శంకర్, బోడ అశ్విన్,పంచాయతీ కార్యదర్శి నరేందర్,టెక్నికల్ అసిస్టెంట్ విక్రమ్,ఉపాధి హామీ కూలీ పాల్గొన్నారు.

నల్గొండ లో మినీ జాబ్ మేళా

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు పలు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలను కల్పించుటకు ఈనెల 30 న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 2. గంటల వరకుజిల్లా ఉపాధి కల్పన కార్యాలయము, ఐ టి ఐ క్యాంపస్, నల్గొండ నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నల్గొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్ పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిక కాబడిన వారికీ రూ.10,000 నుండి 20,000 వరకు జీతం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఉద్యోగాలకు పదవ ఇంటర్ ఐటిఐ (పి ట్టర్ టర్నర్,) డిగ్రీ బి ఫార్మసీ ఇన్ ఫార్మసీ పీజీ చదివిన, 18 నుండి 35 సం,, ల వయసు గల స్త్రీ , పురుషులు అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా తీసుకొని జిల్లా ఉపాధికల్పన కార్యాలయం,ఐటీఐ క్యాంపస్, నల్గొండ వద్ద హాజరు కావాలని పేర్కొన్నారు..మరిన్ని వివరాలకు సెల్‌నెంబర్ 7893420435, 7095612963 సంప్రదించాలని పేర్కొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ -త్రిపురారం



రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పులిపాటి సత్యనారాయణ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పాఠశాలలో రాజ్యాంగ పరిరక్షణకు అందరూ పాటుపడాలని కోరుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదయ్య,స్వామి,లక్ష్మి,మాలోత్ దశరథ్ నాయక్,శ్రీనివాస్,ఝాన్సి,నీలిమా,తిరుపతమ్మ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండలంలోని రాజవరం గ్రామంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కార్యదర్శి సత్యనారాయణ చారి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఎంఎస్ఓ శారద ,ఎంపిడిఓ మల్లేశ్వర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్టిపర్పస్ వర్కర్లకు పూలమాలలు ,శాలువాలతో సన్మానించారు.భారత సంవిధానం పరిరక్షణపై ఉద్యోగులచే కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ బిక్షంరాజు ,ఏపిఓ శ్రీనివాస్ ,ఏపియం నర్సింహ ,ఈసి శ్రీరాములు ,టిఏ కర్తిక్ రెడ్డి, ఫీల్డ అసిస్టెంట్ సైదులు గ్రామ పంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : భారత రాజ్యాంగ మౌలిక అంశాల పట్ల విద్యార్థులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ పేర్కొన్నారు. మండలం లోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజ్యాంగ పరిరక్షణకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరహరి, అయూబ్ ఖాన్, బాబ్లా తదితరులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ : నల్లగొండ జిల్లా కేంద్రం లో మంగళవారం డీవీకే రోడ్డు నందు అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగ ఆమోదించిన రోజు సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిలా చైర్మెన్ గోలి సైదులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ పిచ్చయ్య అడ్వకేట్ యనమల్ల రమేష్ జిల్లాకో చైర్మన్లు రేకుల సైదులు, తెలగమల్ల యాదగిరి, రమేష్, రవికిషన్, రవీందర్, గండమల్ల శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం నాడు నాగార్జునసాగర్ లో ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఉద్యోగుల సంక్షేమ భవన్ లో ఆ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం చిలుకాలని బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. షెడ్యూల్ క్యాస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అలుపూరి శ్రీనివాస్, కార్యదర్శి పి శ్రీనివాస్, కోశాధికారి రాజా లు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని యువత చదివి అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా హిల్ కాలనీలోని స్థానిక న్యూ కిడ్స్ పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, మంగాదేవి ,నాగమణి ,హుస్సేన్ బి, స్నేహలత ,మల్లికా, హసీనా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ తిరుమల గిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామానికి చెందిన బుసిరెడ్డి పాండు రంగారెడ్డి బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిట్యాల : 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. 200 మీటర్ల పొడవు ఉన్న జాతీయ జెండాతో పట్టణంలోని పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. కనకదుర్గ సెంటర్లో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్ కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎం మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి స్వప్న, జి శ్రీనివాస్, ఆసియా తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పిఆర్ ఫౌండేషన్ చైర్మెన్ చెల్లం పాండురంగారావు,మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు నాగిళ్ల మారయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు,మాల మహానాడు మండల అధ్యక్షులు నాగిల్ల మారయ్య మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందించడంలో రాజ్యాంగాన్ని అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో పందుల రాములు గౌడ్,కోడి చర్ల శేఖర్, పగడాల రఘు, మాల మహానాడు నాయకులు చేల్లం బాలసుందర్,యంజాల యాదగిరి, యంజాల,అనిల్ చేల్లం రమేష్,భానుచందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ముదిగొండ రమేష్,జిల్లా రమేష్,మహమ్మద్ మునీర్,అభి,చరణ్,సంతోష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని పఠించినప్పుడే రాజ్యాంగంలోని ప్రతి ఒక్క అంశం జీవిత చరిత్ర గురించి తెలుస్తుందని దేశ భవిష్యత్తు కాకుండా, సమాజంలో జరుగుతున్నటువంటి మార్పులు చేర్పులు కూడా తెలుసుకోవచ్చని మాల మానాడు చింతపల్లి మండల కన్వీనర్ గాదరి జంగయ్య అన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కన్వీనర్ గాదరి జంగయ్య.స్టేట్ కన్వీనర్ నల్లవెల్లి సంజీవ.మండల కార్యదర్శి బండి సైదులు.,చింతపల్లి మాజీ ఎంపిటిసి నల్లవెల్లి సదానందం,సింగర్ కూన యాదయ్య.తదితరులుపల్గొన్నారు.



గిరిజన విద్యార్థిని శైలజ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్

నవతెలంగాణ -క్లాక్‌టవర్

గిరిజన విద్యార్థిని శైలజ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చనిపోయిన వాంకిడి గ్రామానికి చెందిన విద్యార్థి శైలజ పాటు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత గురుకులాల్లో చనిపోయిన 48 మంది విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. పిల్లల తల్లితండ్రులు గురుకులాలకు పంపిస్తే 48 మంది పేద పిల్లలను పొట్టన బెట్టుకున్నారన్నారు. ఇవి మామూలు మరణాలు కాదు. ప్రభుత్వం చేయించిన హత్యలుగానే భావిస్తున్నామన్నారు. కష్టాలు వచ్చాయని పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవద్దు నిబ్బరంగా ఉండండి ప్రభుత్వం బాధ్యాత వహించి విద్యార్థిని కుటుంబాన్ని ఆధుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి పరమేష్, రామచంద్రపురం మాజి సర్పంచ్ మల్లేపల్లి అనిల్ కుమార్, తలారి ఏడుకొండలు,కిరణ్,రాము,సాయి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ -త్రిపురారం

మండలంలోని కామారెడ్డి గూడెం విద్యుత్ ఉప కేంద్రంలో మరమత్తు పనుల దృష్ట్యా ఈనెల 27న ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ఆ డావత్ బాలు తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని కామారెడ్డి గూడెం, కంపాలపల్లి, కొణతాలపల్లి, జి అన్నారం, దుగ్గేపల్లి,బృందావనపురం, మునగబాయి గూడెం, పూసలపాడు, లక్ష్మీపురం తదితర గ్రామాలకు సంబంధించిన గృహ, వాణిజ్య, కార్యక్రమాల వినియోగదారులందరూ సిబ్బందికి సహకరించాలన్నారు.

బాధితునికి సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ వీరబాబు

నవతెలంగాణ-పెద్దవూర

సెల్ ఫోన్ పోగొట్టుకుంటే ఇక నుంచి బాధపడాల్సిన అవసరం లేదని ఎస్ఐ వీర బాబు అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత 40 రోజుల క్రితం మండలం లోని చలకుర్తిగ్రామానికి చెందిన పెరిక సైదులు మండల పరిధిలో ని లింగంపల్లి గ్రామ సమీపంలో తన ఒప్పో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నారు.అప్పట్లో స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీస్ సిబ్బంది సీఈఐఆర్ ద్వారా వెతికి ఒప్పో ఫోన్ ను ట్రే చేసి బాధితునికి మంగళవారం అప్పగించారు.ఈసందర్భంగా ఎస్ఐ వీరబాబు మాట్లాడుతు ఇటీవల పోలీస్ శాఖ నూతనంగా ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వారు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలు పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



వరి కొయ్యలను కాల్చడం భూసారాన్ని దెబ్బతీయటమే

- ఏవో పురుషోత్తం

నవతెలంగాణ-కేతేపల్లి

రైతులు వరి కోయిలను తగలబెట్టడం వల్ల భూసారాన్ని దెబ్బతీయటమే అవుతుందని మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం చెప్పారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతువేదికలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోసిన తర్వాత మిగిలిన వరి కొయ్యలను భూమిలోని కలియ దున్నాలని, ఎట్టి పరిస్థితులలో వాటిని తగలబెట్టరాదని సూచించారు. వరి కొయ్యలను కాల్చినట్లయితే భూమిలోని మేలు చేసే మిత్ర పురుగులు, వానపాములు, ఇతర సూక్ష్మజీవులు చనిపోవడం జరుగుతుందని, దీనివల్ల సమతుల్యత దెబ్బతిని భూమి సారం తగ్గిపోతుందన్నారు . ఈకార్యక్రమంలో రైతులు, రైతు ప్రతినిధులు ఏ ఈ ఓ లు బాలరాజు,ఉమేష్,నాగరాజు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా శ్రీనివాస్

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన చీమల శ్రీనివాసులును బీసీ సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించారు .సోమవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన బీసీల సమరభేరి సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, లాల్ కృష్ణ ,నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుక లక్ష్మీనారాయణ ,విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, అలివేణి యాదవ్, అరూరి లక్ష్మీనారాయణ, ఎడ్ల మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు రూ.12వేల జీవన భృతి ఇవ్వాలి

నవతెలంగాణ-మోత్కూర్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం, జీవన భృతి కింద రూ.12వేలివ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. గ్రామీణప్రాంతాలలో వ్యవసాయపనుల మీద ఆధారపడ్డ, వ్యవసాయ కూలీలు గ్రామాలలో సరైన పనులు దొరుకక, పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లలేక అర్ధాకలితో జీవిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, భరించలేని విద్యా, వైద్యం ఖర్చులు వ్యవసాయ కూలీల జీవనవిధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులలో వంద రోజులు పూర్తి చేసుకున్న వారిని సన్మానించారు. ఏపూర్ జరిగినటువంటి ప్రజాపాలన విజయోత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హసీం పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తిచేసిన ఏర్పుల పిచ్చయ్య, మొక్కల పెంపకంలో కృషి చేసిన మల్సూర్‌ని, గ్రామపంచాయతీ లో ఉత్తమంగా పనిచేసిన నవిల లచ్చయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేష్ ఏపీవో ఈశ్వర్ పంచాయతీ కార్యదర్శి ఉమా, అంగన్వాడి టీచర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ శోభ పాల్గొన్నారు.

మునగాల: మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల జాతర నర్సరీ మరియు గ్రూప్ ఆఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా100 రోజులు పూర్తి చేసుకున్న కొర్ర హీరా, నాగమణి కూలీలకు సన్మానం చేశారు. ఆకుపాములలో అమృత్ సరోవర్ పని ప్రదేశంలో వంద రోజులు పూర్తి చేసుకున్న వెంకట్రామయ్య, బాణాల కమలమ్మ కూలీలకు సన్మా నటించారు. ముకుం దాపురం గ్రామపంచాయతీ నందు పశువుల కొట్టం పనిని, నర్సరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శిరీ ష,తాహసీల్దారు వలిగొండ ఆంజ నేయులు, ఎంపిడిఓ రమేష్ దీన దయాళ్, ఏపీఓ శైలజ, ఈసీ కళ్యాణ్, నాగరాజు, పంచాయతీ సెక్రటరీ స్వేత పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో జాప్యం సరికాదని మాదిగ జేఏసీ చైర్మెన్ పిడమర్తి రవి అన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ఈమేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కృషి ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులతో పాటు చింతకుంట్ల చింతయ్య, బొంకూరి శ్రీను పాల్గొన్నారు.



తెలంగాణ మరో గాంధీ మాజీ సీఎం కేసీఆర్

- జిల్లా ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



2001 సంవత్సరం నుంచి 14 ఏండ్ల వరకు శాంతియుత పద్ధతిలో సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మరో గాంధీ అని దీక్ష దివాస్ ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నవంబర్ 29న దీక్ష దివాసును 2009 న ప్రారంభించి, శాంతియుత పద్ధతిలో నిరసన చేపటగా ఖమ్మంలో అరెస్టు చేయడంతో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమాన్ని ఉవ్వెత్తున చేయడంతో డిసెంబర్ 9న అప్పటి హోంమంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేశారన్నారు. తెలంగాణ సాధించిన మరో గాంధీ మాజీ సీఎం కేసీఆర్ దీక్ష దివాసన స్ఫూర్తిగా తీసుకోవాలని, దీక్ష దివాస్ స్ఫూర్తిని ప్రజల్లో తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వరాష్ట్రకల శాఖరానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29 అన్నారు. నవంబర్ 29 తేదీన నిర్వహించే బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమానికి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ మధు సూదన్‌రెడ్డి, ఎడ్లసత్తిరెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకలశ్రీనివాస్, మాజీఎంపీపీ ఎరుకల సుధాకర్‌గౌడ్, అతికేం లక్ష్మీనారాయణగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

'విధిగా సర్వే చేయించుకోవాలి'

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 9వ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరిగిందని సర్వే సుమారుగా 98శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ తెలిపారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.మోత్కూర్ పురపాలక సంఘ పరిధిలో ఎవరైనా సర్వే నిర్వాహణకు సంబంధించి అధికారులు మీ వద్దకు రాకున్న మీరు అందుబాటులో లేకపోవడం వల్ల లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గాని సర్వే నమోదు కాని కుటుంబాల వారు 100శాతం నమోదు కొరకు అందరూ సహకరించగలరని కోరారు ఇందులో భాగంగా సర్వేలో ఇంకా మిగిలి ఉన్న కుటుంబాలు సంబంధిత పురపాలక సంఘ కార్యాలయం నందు ఏర్పాటు చేయబడిన మొబైల్ నెంబర్ 9959297575 చరవాణి ద్వారా సర్వే పూర్తికాని విషయం తెలియజేసినచో మీ ఇంటికి వచ్చి సర్వే చేస్తామన్నారు.

ఐకేపీ కేంద్రాల నిర్వహకుల బాధలు తీర్చేది ఎవరు ?

నవతెలంగాణ-తిరుమలగిరి

ఐకేపీ కేంద్రాలు నిర్వహించే నిర్వాహకుల బాధలు వర్ణనాతీతం. ప్రభుత్వం ఐకెపి కేంద్రాలను తప్పకుండా ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలలో సంఘ బంధాలు లోని మహిళలు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ రైతులకు ప్రభుత్వానికి వారిదిగా ఉంటున్నారు. నిర్వాహకులకు ఇచ్చే కమిషన్ గత సంవత్సరం, డబ్బులు నిర్వాహకులకు ఇప్పటివరకు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక కేంద్రం నిర్వహించాలంటే సుమారుగా లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అప్పో సప్పో చేసి కేంద్రాలను సజావుగా నిర్వహించి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వానికి మాట రాకుండా ఐకెపి కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించడం తప్ప నిర్వాహకులకు ఇవ్వవలసిన కమిషన్ డబ్బులు ఇవ్వకుండా వారిని అప్పులపాలు చేయడంతో కేంద్రాల నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. ఒక దశలో కేంద్రాలు నిర్వహించలేమని చెబితే అధికారులు మాత్రం మీరు నిర్వహించాల్సిందే అని ఆర్డర్ వేస్తున్నారని పేరు చెప్పలేక పోతున్నారు. కానీ ఇవ్వవలసిన కమిషన్ ఇవ్వకపోవడంతో వారిపైన అప్పుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం నిర్వహించే సమయంలో గన్నీ బ్యాగులు తెచ్చుకోవాలంటే సొంతంగా వాహన ఖర్చులు పెట్టుకొని తెచ్చుకోవాల్సిందని, 5000 గన్నీ బ్యాగులు తెచ్చుకుందాం అంటే వేయడానికి దించడానికి మూడు వేల రూపాయలు హమాలికి ఇవ్వాల్సిందేనని తెలుస్తుంది. ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని అధికారులు చెప్పడమే తప్ప ఆచరణలో పెట్టడం లేదు. లారీలు రావాలంటే లారీ డ్రైవర్ కు బస్తాకు ఒకటి నుండి రెండు రూపాయలు ఇస్తేనే లారీలు కేంద్రానికి వచ్చి ధాన్యంతో నింపిన బస్తాలను మిల్లులకు ఎగుమతి చేసుకుంటారు. రూల్స్ ప్రకారంగా మేము డబ్బులు ఇవ్వమని కేంద్ర నిర్వాహకులు అంటే ఆ కేంద్రానికి లారీలు అసలే రావని చెబుతున్నారు.

భారత రాజ్యాంగంతో బానిస బతుకుల నుండి విముక్తి

- రాజ్యాంగ దినోత్సవ సభలో వక్తలు

నవతెలంగాణ-భువనగిరి



దేశంలో 1950 జనవరి 26 కి ముందు ఉన్న బానిస వ్యవస్థ నుండి విముక్తి చేసి దేశ పౌరులందరికి అన్ని రంగాలలో సమాన హక్కులను అందించి మనిషిని మనిషిగా గుర్తించేలా చేస్తుంది మన రాజ్యాంగమని వక్తలు అన్నారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా పర్యవేక్షణ కమిటీ,పూలే,అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్త నిర్వహణలో రాజ్యాంగ ప్రచారోద్యమ సభ జిల్లా కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మెన్ ఎండి అవేజ్ చిస్తీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కనుకుంట్ల శ్రీరేఖబాబూరావు, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య మాట్లాడారు.దేశ ప్రజలందరి భవిష్యత్, సంక్షేమం, రక్షణ, అభివృద్ధికి హక్కులు కల్పించిన గొప్ప రాజ్యాంగం మనదన్నారు. ఈ రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు.ఫూలే, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, ప్రజా పర్యవేక్షణ కమిటీ బాధ్యులు ఇటుకల దేవేందర్ అధ్యక్షత వహించగా సురుపంగ శివలింగం సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈరపాకనర్సింహ,పడిగెల రేణుకప్రదీప్, మైనార్టీ నాయకులు ఎండి.అతహర్, సామాజిక ఉద్యమనాయకులు బుగ్గ మైసయ్య, చిలుకమారి గణేష్,బర్రె సుదర్శన్, ప్రమీల, దుబ్బ రామకృష్ణ, దిడ్డి యాదగిరి, అన్నంపట్ల కృష్ణ, కర్తాల శ్రీనివాస్, నాగారం శంకర్, అబ్దుల్లాపురం వెంకటేష్, బర్రె నరేష్, బాసాని మహేందర్, గ్యాస్ చిన్న డాకూరి ప్రకాష్, అందేసాయి, ఎర్రమహేందర్, కోళ్ల జహంగీర్, జాలిగం శివ, అందె నరేష్, పాల్గొన్నారు.

అంబేద్కర్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కృషి ఎనలేనిదని అ సంఘం నాయకులు కొనియాడారు.భారత రాజ్యాంగం అమలై 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బల్లెం రామస్వామి,మహేశ్వర స్వామి,మందుగుల బాలకృష్ణ,మందుగుల దానయ్య,మందుగుల శ్రీను,కట్ట నర్సింగరావు,సరిపల్లి శంకరయ్య,అనిమల రాములు,యాదగిరి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెయినింగ్ సెంటర్‌లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నవభారత్ యూత్ అసోసియేషన్,నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజనేయులు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేశారు. అనంతరం ట్రెయినింగ్ సెంటర్ విద్యార్థులకు సమాజ అవగాహనపై పరీక్ష నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు.యువజన సంఘం నాయకులు ట్రెయినింగ్ సెంటర్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, వాలంటీర్ అంబేద్కర్, అసిస్టెంట్ మేనేజర్ జానకిరాములు, మురళి, ట్రెయినింగ్ ఫ్యాకల్టీ భువనగిరి రేణుక, కైసర్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సామాజిక కార్యకర్త వేముల సైదులు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కక్కిరేణి గ్రామంలో మంగళవారం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం గ్రామీణుల చేత ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మదారి కిషన్‌రావు, కన్నెబోయిన యాదయ్య, భిక్షమయ్య, కిన్నెర రమేష్, కొంపెల్లి నరసింహ, భాష పాక వంశీ, నల్ల సాలయ్య, అరవింద్, లింగయ్య, జోగు శివ, బోడ పవన్, సంధ్య, మంగమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి

నవతెలంగాణ -మాడుగులపల్లి

మండలంలోని కన్నెకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు అధికారులకు విన్నవించిన ఎలాంటి ఉపయోగం లేకపోవడం తో గ్రామంలో మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అంగన్వాడీ పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం లో పాల్గొన్న అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, నిడమనూరు పీఏసీఎస్ చైర్మెన్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గంజి భాస్కర్‌ను పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యులు గంజి భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అయి గ్రామంలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న భాస్కర్‌ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మాటి లింగారెడ్డి, నాయకులు పోషబోయిన పరమేశ, తాటిపాముల జంగయ్య, గ్రామ శాఖ కార్యదర్శి నిమ్మల మధు, చేనేత సహకార సంఘం మాజీ కార్యదర్శి గంజినరసింహ, సాగర్లసైదులు, మిరియాలనరేష్, మిర్యాల వెంకటేష్, పున్నదామోదర్, అవనగంటిశ్రీశైలం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి మేళతాళాలు బహూకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం పాత గ్రామంలోని ఏళ్ల క్రితం ప్రతిష్ఠించబడ్డ శివాలయానికి హైదరాబాద్ వాస్తవ్యులు ఊర బిక్షమయ్య పుష్ప దంపతులు కుటుంబ సమేతంగా వచ్చి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శివాలయానికి రాజ మేళ తాళం బహుకరించారు.వారికి శివ స్వాములు మరియు పురోహితులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో శివునికి అభిషేకం పూజలు చేయించారు.వారికి శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ గురు స్వామి నాతి వీరమల్లు, మాచర్ల నాగాచారి, జంపాల సత్తయ్య, తాటి ప్రసాద్, ఆలయ పూజారి సాంబయ్య, మరియు నోముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై మండల స్థాయి సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అభివృద్ధి అధికారి డి.సోమసుందర్ రెడ్డి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శితో గ్రామ పంచాయితీ ఎన్నికలు 2024 వార్డు వారీగా, గ్రామ పంచాయితీల వారీగా అనుబంధం ఓటరు జాబితా తయారీ మరియు నవీకరణ జారీచేయబడిన సర్క్యులర్ పై మండల స్థాయి సమావేశము నిర్వహించారు.ఈ కార్యక్రమములో అన్ని రాజకీయ పార్టీ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్

నవ తెలంగాణ-సూర్యాపేట

యూనియన్ బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ గ్రూప్స్ ఆఫ్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంజి రోడ్ యూనియన్ బ్యాంకు బ్రాంచిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బ్యాంకు అధికారులు ప్రభుత్వాలు అందించే సబ్సిడీ రుణాలపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. యూనియన్ బ్యాంకు ఎంజి రోడ్ బ్రాంచిని సూర్యాపేట, పరిసర అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేలా పట్టన నడిబొడ్డుకు మార్చడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.హనుమంతరెడ్డి, ఏజీఎంలు టి.సర్వేష్, ఎన్.సుధాకర్రావు, బ్రాంచి హెడ్ బి.లక్ష్మీజీ పాల్గొన్నారు.

ఎంజీయూ అధ్యాపకురాలు సంధ్యారాణికి ఓయూ డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఎంజీయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకురాలు దాసరి సంధ్యారాణి కి. ఉస్మానియా విశ్వవిద్యాలయ డాక్టరేట్ ప్రధానం. చేసింది. ఓయూ అధ్యాపకురాలు ఆచార్య శ్యామల పర్యవేక్షణలో 'ఫ్రేమ్ వర్క్ ఫర్ డిసీస్ డిటెక్షన్ యూజింగ్ కాన్వల్యూషన్ న్యూరల్ నెట్వర్క్ బేస్డ్ క్లాసిఫికేషన్ ఇన్ టొమాటో లీవ్స్' అంశంపై పరిశోధించి తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తన పరిశోధన విశేషాలను వివరిస్తూ కృత్రిమ మేధస్సు ద్వారా పంటల్లో వ్యాధుల గుర్తింపు, తద్వారా నష్ట నివారణతో పాటు ఆరోగ్యకరమైన పంటలు సాగుకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పంటల్లో సహజంగా వ్యాపించే ఎర్లీ బ్లయిట్, లేట్ బై బ్లయిట్, సెప్టోరియా లీఫ్ బ్లాక్ వంటి వ్యాధులను సులభంగా గుర్తించవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందనలు తెలుపుతూ సమాజ హితమైన మరిన్ని పరిశోధనలు అవసరమన్నారు. సంధ్యారాణికి కళాశాల అధ్యాపకులు అధికారులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

జాతీయ ఉత్కర్ష అభియాన్ పై అవగాహన

నవతెలంగాణ -పెద్దవూర

గిరిజన తండాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా, గిరిజనుల సంక్షేమం కోసంకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం పీఎం ధర్తీ ఆబజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభ్యాన్ పథకంపై మంగళవారం మండలంలోని తుంగతుర్తి, చలకుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని తండాల ప్రజలకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డీటీడీవో ఎస్పీ రాజ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం కరపత్రాలను విడదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి,మండల విద్యాధికారి తరిరాము, అంగన్వాడి సూపర్వైజర్ వెంకాయమ్మ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కొల్లు బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి,అహల్య, శ్రీనివాస్, సుధాకర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ ధీర వనిత రాణి రుద్రమదేవి

- 80 ఏండ్ల వయసులో అంబదేవుడు చేతిలో హతం
- చందుపట్ల శాసనంలో వెలుగులోకి
- నేడు రుద్రమ వర్ధంతి

నవతెలంగాణ -నకిరేకల్





తెలంగాణ వీర వనిత... కాకతీయుల ముద్దుబిడ్డ... పోరాట పటిమకు నిలువెత్తు సాక్ష్యం... మన రాణి రుద్రమ.. ఆ పేరులోనే రౌద్రం తొణికిసలాడుతుంది. ఎంతమంది ఎదురొచ్చినా వెనకడుగు వేయకుండా కాకతీయ సామ్రాజ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంది. రాయ గజకేసరి బిరుదు గాంచిన కాకతీయ వీర వనిత రుద్రమదేవి 13వ శతాబ్దంలోనే పరిపాలనలో అగ్రగామి. కడవరకు యుద్ధరంగంలో మడమతిప్పని వీరనారి. గణపతి దేవుడి మొదటి పుత్రికగా ఓరుగల్లు సామ్రాజ్యపు పగ్గాలందుకొని పచ్చదనం పరిరవిల్లెలా పాలించింది. మహిళ అని దూసుకొచ్చిన శత్రు సైన్యాలను తుద ముట్టించిన అది ఆమెకే చెల్లింది. అలనాడే అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆ వీరనారి. మన జిల్లా గడ్డమీద కన్నుమూసింది. నకిరేకల్ మండలంలోని చారిత్రక గ్రామం నేటి చందుపట్ల పరిసరాలే ఆమె చివరి యుద్ధానికి వేదికలయ్యాయి.

జిల్లాలోని నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామ శివారులో రాణి రుద్రమదేవి మరణ శిలాశాసనం ఉంది దీంతో ఈ గ్రామం చరిత్ర పుటల్లోకి ఎక్కింది. రాణి రుద్రమదేవి మరణం గురించి వివరాలు తెలిపే వందల ఏళ్ల నాటి అరుదైన శిలాశాసనం చందుపట్ల గ్రామంలోని ఉ%శీ%దన్న విషయాన్ని పరిశోధకుడు, చరిత్రకారుడు డి. సూర్య కుమార్, పెరంబుర్ రంగాచార్యుల నేతృత్వంలో వివేకానంద యువజన మండలి ప్రతినిధి టంగుటూరి సైదులు ఆధ్వర్యంలో గ్రామ యువత కలిసి దశాబ్దం క్రితమే గుర్తించారు. గ్రామం పడమటివైపు ఊరి వెలుపల పెద్ద ముత్యాలమ్మ గుడి దగ్గర దీన్ని కనుగొన్నారు. సగానికి పైగా భూమిలోకి పూడుకుపోయిన ఆ శాసనాన్ని పునరుద్ధరించారు. ఈ పునరుద్ధరణ కోసం అప్పటి కలెక్టర్ రూ. 80 వేలు మంజూరు చేశారు. అంతేకాకుండా పురావస్తు శాఖ డైరెక్టర్ చిన్నారెడ్డిని ఇక్కడకు తీసుకొచ్చి శాసనం గ్రామ చరిత్రను ఆయనకు వివరించారు. రుద్రమదేవి మరణ శాసన పాఠాన్ని ఇటీవల ఎంఏ దూరవిద్య ప్రథమ సంవత్సరం తెలుగులో పాఠ్యాంశంగా కూడా ప్రవేశపెట్టారు.

శాసన వివరాలు ఇవే

మండలంలోని చందుపట్ల గ్రామంలో రుద్రమదేవి మరణ శిలా శాసన వివరాలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కాకతీయులు ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించాలని అర్థమవుతుంది. చక్కటి పరిపాలన అందించి ప్రజల అవసరాలు తీర్చి వారి హృదయాలలో స్థానాన్ని సంపాదించుకున్నారు .వీరవనిత రుద్రమదేవి ప్రతి స్త్రీకి ఆదర్శంగా నిలుస్తుంది. గణపతి దేవుని కూతురు రుద్రమదేవి బాల్యం నుంచి అస్సరసస్త్ర విద్యల్లో అగ్రగన్యురాలై విజయ కుమారుడి వలె రాజ్యపాలన చేసింది ఆమె పరిపాలనకు ఎవరు సాటిరారు ఎన్నో దారులను తిప్పి కొట్టి శ్రీ మన్మహా వీర రాయగజగేసరి బిరుదాంకితురాలైన రుద్రమ చివరి ఘట్టం మండలంలోని చందుపట్ల గ్రామ ప్రాంతంలో జరిగినట్లు ఈ శాసనం ద్వారా తెలుస్తుంది. పూర్వికులు రాజ్య పర్యటనలో భాగంగా వరంగల్ పిల్లల మరి నుండి ఇనుపముల గ్రామం మీదుగా చందుపట్ల గ్రామానికి చేరుకొని శివ పూజలు నిర్వహించి పానగల్లు ప్రాంతానికి వెళ్లేవారని తెలుస్తుంది. ఈ ప్రాంతంలో వారికి కొంత సైన్యం ఉన్నట్లు శాసనం ద్వారా వెల్లడైంది. చందుపట్లలో బయల్పడిన క్రీస్తు శకం 1289 నవంబర్ 27 నాటి శాసనమిది. రాణి రుద్రమదేవి ఆమె సేనాధిపతి మల్లికార్జున నాయకుడు వీరమరణం పొందినందుకుగాను వారి జ్ఞాపకార్థం పువ్వుల ముమ్మడి అనే బంటు ఈ శాసనం వేయించాడు. సోమనాథ దేవునికి కొంత భూమిని దానవిచ్చినట్లు ఈ శాసనం పేర్కొంటుంది. దీనిని బట్టి ఈ శాసనం వేయించడానికి కొన్ని రోజుల ముందు అంటే క్రీస్తు శకం 1289 నవంబర్ 27న మరణించినట్లు స్పష్టమవుతుంది. పానగల్లు శాసనాన్ని బట్టి మల్లికార్జున నాయకుడు రుద్రమదేవి సర్వ సైన్యాధ్యక్షుడు అని నిర్ధారణ అవుతుంది. మల్లికార్జున కుమారుడు పువ్వుల ముమ్మడి రుద్రమదేవి మహారాణికి ధర్మవుగా ఈ శాసనం వేయించాడు. అప్పటికి రుద్రమదేవి 80 సంవత్సరాల వృద్ధురాలై ఉండాలి. జన్మత సాహసవంతురాలైనందున ఆమె సైనికుల్లో ఉత్సాహం, ప్రేరణ కలిగించడం కోసం మల్లికార్జునుడి అండతో ఆ వయసులో కూడా సైన్యానికి నాయకత్వం వహించి ఉండవచ్చు. త్రిపురాంతకం శాసనాన్ని బట్టి అంబదేవుడితో పోరాడి ఆ యుద్ధంలో మల్లికార్జునుడితో సహా మరణించినట్లు తెలుస్తుంది. ఒక వృద్ధ చంపానని చెప్పుకోవడం తనంతటి యోధుడికి పరువు నష్టం కనుక ఈ విషయాన్ని తన శాసనాలలో ఎక్కడా ప్రస్తావించలేదు. ఓరుగల్లు సామ్రాజ్య పాలకులైన కాకతీయులు ఆనాడు ఈ మార్గం నుంచే శ్రీశైలానికి వెళ్లే వారని, పిల్లలమర్రి, ఇనుపాముల, చందుపట్ల, పానగల్లు పట్టణాల మీదుగా పయనం సాగేదని చరిత్రకారులు చెప్తున్నారు.

రుద్రమ విగ్రహాన్ని ప్రకృతే ఆవిష్కరించింది..!

చందుపట్ల గ్రామ స్టేజి వద్ద దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రుద్రమదేవి విగ్రహాన్ని పకృతే ఆవిష్కరించింది. వివేకానంద యువజన మండలి ప్రతినిధులు ప్రతిష్ఠించిన రుద్రమ మరణశిల శిలా శాసనాన్ని పరిశీలించేందుకు 2012 ఆగస్టులో నాటి కలెక్టర్ ముక్తేశ్వరరావు చందుపట్ల కు రావడంతో ప్రతినిధులు శిలాశాసనం పరిస్థితిని వివరించారు. కాకతీయ రాణి రుద్రమ ఈ ప్రాంతంలో వీరమరణం పొందినందున ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని రుద్రమదేవి కాంసె విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని యువజన మండలి సభ్యులు కలెక్టర్ కు వివరించారు. చందుపట్లలో రుద్రమదేవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నల్లగొండ ఎస్ బి హెచ్ బ్యాంకు అధికారులతో మాట్లాడి రూ.6.50లక్షలతో కాంస్య విగ్రహాన్ని తయారు చేయించారు. రూ. 2.50 లక్షలతో విగ్రహ ప్రతిష్ట దిమ్మెను ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని మాత్రం ప్రకృతి ఆవిష్కరించింది.



ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితమైనది భారత రాజ్యాంగం

భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా ఏజీఎం డా. రాఘవేంద్ర సింగ్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ దేశాలన్నిం టిలోకి. అతిపెద్ద లిఖితమైనది భారత రాజ్యాంగం.,ఒక వైవిధ్యభరితమైన , ఉత్కృష్ట గ్రంథమని భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా ఏజీఎం (క్యు సి) డా. రాఘవేంద్ర సింగ్ అన్నారు. భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు. మంగళవారం నిర్వహించారు. ఈవేడుకల్లో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగంలో పొందుపరచిన ఉన్నత విలువలు, ఆదర్శాల సాధనకు డా. అంబేడ్కర్ స్ఫూర్తితో పౌరులందరు పాటుపడాలని అభిలషించారు. అనంతరం ఉద్యోగులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కె ఎన్ కె ప్రసాద్, రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, కాశిరెడ్డి,పవన్, కుసుమ, బీ. రాము నిర్వాహకులు సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

2న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ -మునుగోడు



డిసెంబర్ 2న మిర్యాలగూడలో 21వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వరికుప్పల ముత్యాలు కోరారు మంగళవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో మహాసభ విస్తృత ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలుచోట్లలో వాల్ రైటింగ్స్ చేయించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కట్టా లింగస్వామి , పగిళ్ల యాదయ్య , బోందు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శిష్య పాఠశాల విద్యార్థుల ఎంపిక

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఈనెల 24న నల్లగొండ జిల్లా మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పట్టణంలోని శిష్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తెలిపారు. తమ విద్యార్థులు కారుణ్య, సంతోష్‌లు పరుగుపందెంలో, కీర్తన జావెలెన్ త్రోలో రాష్ట్ర స్తాయికి ఎంపికయ్యారన్నారు. వీరు మంచిర్యాలలో డిసెంబర్ 1న జరిగే రాష్ట్రస్థాయిలో జరిగే అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. అదేవిధంగా జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పలు క్రీడా అంశాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించినట్లు తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొంటారని అన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలవరుడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శిరీషా, పీఈటీ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.